# ఈ నెల 14 నుండి నిండు నూరేళ్ల సావాసం ప్రారంభం




**సూర్యాపేట టౌన్ ఆగస్టు 10 మనం న్యూస్:** ఈ నెల 14 నుండి జీ తెలుగు లో సరికొత్త ధారావాహిక నిండు నూరేళ్ల సావాసం ప్రారంభం అవుతున్నట్లు యాజమాన్యం గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు అభిమానించే చానెల్ జీ తెలుగులో ప్రసారమయ్యే ఈ సీరియల్‌లో ప్రేక్షకులకు వినోదాన్ని పంచడమే కాకుండా ఎవరు ఊహించని మలుపులు, ఆసక్తికర కథనాలతో సాగుతుందని, ఇండియన్ ఆర్మీలో పని చేసే అమరేంద్ర అతని నలుగురు పిల్లల చుట్టూ కథ సాగుతుందని, అమరేంద్ర భార్య అరుంధతి మృతి తర్వాత, అరుందతి స్నేహితురాలి సహాయంతో పిల్లలను చూసుకుంటుండగా ఆత్మగా వచ్చిన అరుందతి ఇంట్లోకి వచ్చి తన పిల్లలను కనిపెడుతూ ఉంటుందని ఇలా ఎన్నో సన్ని వేశాలు ఇందులో మిళితమై ఉంటాయని పేర్కొన్నారు. జీతెలుగు ప్రేక్షకుల నచ్చే విధంగా ప్రతి కార్యక్రమాన్ని చేస్తుందని, ఈ సీరియల్ కూడా వీక్షకులకు తప్పక నచ్చుతుందని, ప్రతి రోజు సాయంత్రం 7 గం.లకు ప్రారంభమవుతుందని తెలిపారు.




# మనం
## నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం । 11 । ఆగస్టు । 2023 । పేజీలు : 6


# ఎన్‌బిఆర్ ఫౌండేషన్ ఏ హ్యూమనిజం

- యువత భవితకు భరోసా ఫౌండేషన్ ఛైర్మన్ నల్లమోతు సిద్ధార్థ
- పోటీ పరీక్షలకు 486 రోజుల పాటు 2605 మందికి ఫ్రీ కోచింగ్..!
- 41 మందికి ప్రభుత్వ జాబ్స్ 1500 మందికి ప్రైవేట్ సెక్టార్లో ఉపాధి
- పేద,మధ్య తరగతి యువతకు కొలువుల సాధనకు కేరాఫ్..!
- ఆపదలో సామాన్యులకు అండ..!





**మిర్యాలగూడ ఆగస్టు 09 (మనం న్యూస్) :** సేవ ఇది అక్షరాలను చేర్చి నిర్మించిన పదమే కాదు..ఆపదలో అక్కరలో భరోసా ఇస్తూ మానవీయ బంధాలను బలోపేతం చేసే ఆచరణకు ప్రతిరూపం. సేవ అనేది కేవలం పెదాలతో పలికి వదిలేసేది కాదు , మన దగ్గరకు వచ్చిన వారికి మీకేం కాదు మేమున్నామన్న ధైర్యమిస్తూ అభయ హస్తమిచ్చే బరువైన బాధ్యత. హ్యూమానిటీని ప్రదర్శించే భౌతిక చర్య. ఇందుకు నిదర్శనంగానే నల్లమోతు సిద్ధార్థ ఛైర్మన్ గా ఏడేళ్ల క్రితం ఏర్పాటు చేసిన ఎన్ బీ ఆర్( నల్లమోతు భాస్కర రావు ) ఫౌండేషన్ మిర్యాలగూడ నియోజకవర్గంలో తన సేవలను అనేక రకాలుగా విస్తరిస్తోంది.

**పుష్కరాల వేళ పురుడుపోసుకున్న ఎన్ బీఆర్ ఫౌండేషన్..!**

ఐదు పదుల వయసులో ఎమ్మెల్యేగా తన తండ్రి నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి అందిస్తున్న సేవలకు ప్రజల నుంచి వస్తున్న ఆదరణకు, ఆత్మీయ పలకరింపులను అందుకుంటున్న తీరుకు అతని సుదీర్ఘ రాజకీయ అనుభవంలో ఎంతో మంది ఫ్యామిలీలకు చేయూతను అందించిన ఆయన పనితీరును ఆదర్శంగా తీసుకున్న తనయుడు నల్లమోతు సిద్ధార్థ తన సేవలను సైతం ప్రజలకు అందించేందుకు ప్రసిద్ధ వాడపల్లి

2లో...

# కేంద్ర రైల్వేశాఖ మంత్రిని కలిసిన ఎంపీ



**సూర్యాపేట టౌన్ ఆగస్టు 10 మనం న్యూస్:**

కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను ఢీల్లీలో గురువారం రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్ కలిశారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ..... సికింద్రబాద్ నుండి ఆలేరు వరకు ఎంఎంటిఎస్ సర్వీస్‌లు నడపాలని, బిబి నగర్ నుండి నడికుడ మధ్య డబుల్ లైన్, చిట్యాల నుండి మునుగోడుకు వెళ్లే రోడ్డులో రైల్వే బ్రిడ్జికి బదులు అండర్‌పాస్, దీంతో పాటుగా యాదాద్రి నల్లగొండ జిల్లాల్లో ఉన్న స్టేషన్లలో మౌళిక వసతులను కల్పించాలని కోరినట్లు తెలిపారు.

# శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించిన ముఖ్యమంత్రి ఆశయాలను సాధించాలి

**- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జి.జగదీశ్ రెడ్డి**



**భువనగిరి, ఆగస్టు 10 (మనం న్యూస్):**

గురువారం నాడు రాయగిరిలోని సోమా రాధాకృష్ణ ఫంక్షన్ హాలులో గ్రామ రెవిన్యూ సహాయకులకు వేతన స్కేలు మంజూరు చేస్తూ వివిధ శాఖలకు కేటాయింపు, జూనియర్ పంచాయితీ కార్యదర్శులకు సాధారణ వేతన స్కేలు మంజూరు చేస్తూ పంచాయితీ కార్యదర్శి గ్రేడ్ -%×ం% నియామక ఉత్తర్వులను మంత్రి ముఖ్యఅతిథి హాజరై అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఈరోజు శాశ్వత ఉద్యోగులుగా గ్రామ రెవెన్యూ సహాయకులకు నియామక పత్రాలను, 4 సంవత్సరాలు పనిచేసిన జూనియర్ పంచాయితీ కార్యదర్శులకు రెగ్యులర్ ఉత్తర్వులను అందచేస్తున్న సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈరోజు మన జీవితంలో గొప్ప మార్పును సాధించుకోబోతున్నామన్నారు. ఈరోజు మన ముఖ్యమంత్రి తీసుకున్న ఈ నిర్ణయం బహుశా మీరు కూడా ఊహించలేదని, ఈ స్థాయిలో ఒకేసారి జూనియర్ అసిస్టెంట్లుగా, రికార్డు అసిస్టెంట్లుగా మీ మీ చదువులను, సీనియారిటీని బట్టి ఈ రకమైన శాశ్వతమైన జీవితానికి భద్రతనిచ్చే ప్రభుత్వ ఉద్యోగాలకు వస్తామనే విషయంలో ఎప్పుడూ ఎవరూ కలగనలేదన్నారు. ముఖ్యమంత్రి మొదటగా ప్రతిపాదన పెట్టినప్పుడు ఈ రాష్ట్ర నాయకులందరు కూడా ఆశ్చర్యపోయారని, ఇది జరుగుతుందా లేదా అని నమ్మడానికి ఇబ్బంది పడ్డారని, మాకేదైనా జీతం పెంచండి లేదా ఉన్నదాంట్లో పర్మనెంట్ అవకాశం ఉంటే పరిశీలించమనే విజ్ఞప్తితో వారు కలిసిప్పుడు ముఖ్యమంత్రి చెప్పిన విషయం విని వారంతా షాక్ అయ్యారని అన్నారు. మీరే కాదు మా విద్యుత్ ఉద్యోగులు కూడా దాదాపు 20 వేల మంది అప్పటి వరకు 2014 ముందు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులుగా వుండి వివిధ ఏజెన్సీల ద్వారా నియామకాలు పొంది ఆరు నెలలకు ఒకసారి కూడా జీతాలు రాక, ప్రభుత్వ ఏజెన్సీలకు వచ్చినా వారు జీతాలు ఇవ్వక, ఇచ్చే జీతంలో కూడా ఏజెన్సీలు కొంత విత్ డ్రా చేసుకొని వాళ్లను ఇబ్బంది పెడుతున్న సమయంలో మధ్య దళారుల పీడ వదిలించండి, కనీసం ఇచ్చే వేతనం నేరుగా ఇవ్వండి అనే విజ్ఞప్తితో ముందుకొచ్చారని అన్నారు. ముఖ్యమంత్రి దృష్టికి ఈ విషయం తీసుకుపోయినప్పుడు మనందరికి వెలుగులునిచ్చే వీళ్ల జీవితాలు చీకటిలో ఉండడం కరెక్టు కాదని, వారిని కూడా శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని...

# ఎన్‌బీఆర్ ఫౌండేషన్ ఏ హ్యూమనిజం

- యువత భవితకు భరోసా ఫౌండేషన్ ఛైర్మన్ నల్లమోతు సిద్ధార్థ
- పోటీ పరీక్షలకు 486 రోజుల పాటు 2605 మందికి ఫ్రీ కోచింగ్..!
- 41 మందికి ప్రభుత్వ జాబ్స్ 1500 మందికి ప్రైవేట్ సెక్టార్లో ఉపాధి
- పేద,మధ్య తరగతి యువతకు కొలువుల సాధనకు కేరాఫ్..!
- ఆపదలో సామాన్యులకు అండ..!







**మిర్యాలగూడ ఆగస్టు 09 (మనం న్యూస్) :**

సేవ ఇది అక్షరాలను చేర్చి నిర్మించిన పదమే కాదు..ఆపదలో అక్కరలో భరోసా ఇస్తూ మానవీయ బంధాలను బలోపేతం చేసే ఆచరణకు ప్రతిరూపం. సేవ అనేది కేవలం పెదాలతో పలికి వదిలేసేది కాదు , మన దగ్గరకు వచ్చిన వారికి మీకేం కాదు మేమున్నామన్న ధైర్యమిస్తూ అభయ హస్తమిచ్చే బరువైన బాధ్యత. హ్యూమానిటీని ప్రదర్శించే భౌతిక చర్య. ఇందుకు నిదర్శనంగానే నల్లమోతు సిద్ధార్థ ఛైర్మన్ గా ఏడేళ్ల క్రితం ఏర్పాటు చేసిన ఎన్ బీ ఆర్( నల్లమోతు భాస్కర రావు ) ఫౌండేషన్ మిర్యాలగూడ నియోజకవర్గంలో తన సేవలను అనేక రకాలుగా విస్తరిస్తోంది.

**పుష్కరాల వేళ పురుడుపోసుకున్న ఎన్ బీఆర్ ఫౌండేషన్..!**

ఐదు పదుల వయసులో ఎమ్మెల్యేగా తన తండ్రి నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి అందిస్తున్న సేవలకు ప్రజల నుంచి వస్తున్న ఆదరణకు, ఆత్మీయ పలకరింపులను అందుకుంటున్న తీరుకు అతని సుదీర్ఘ రాజకీయ అనుభవంలో ఎంతో మంది ఫ్యామిలీలకు చేయూతను అందించిన ఆయన పనితీరును ఆదర్శంగా తీసుకున్న తనయుడు నల్లమోతు సిద్ధార్థ తన సేవలను సైతం ప్రజలకు అందించేందుకు ప్రసిద్ధ వాడపల్లి శ్రీ మీనాక్షి అగస్త్యేశ్వరస్వామి ఆలయ క్షేత్రం వేదికగా 2016 ఆగస్టు 12వ తేదీన పవిత్ర కృష్ణా పుష్కర వేడుకల వేళ ఎన్ బీ ఫౌండేషన్ ను ప్రారంభించారు. నాటి పుష్కరాల సమయంలో 12 రోజుల పాటు వాడపల్లి, అడవిదేవులపల్లి పుష్కర ఘాట్లకు వచ్చిన భక్తుల్లోని వికలాంగులకు, వృద్ధులకు, చిన్నారులకు ఎన్ బీ ఆర్ ఫౌండేషన్ వాలంటీర్లు పలు సేవలను చేశారు. పవిత్ర కృష్ణా మూసీ సంగమ క్షేత్రంలో పురుడు పోసుకున్న ఫౌండేషన్ సేవకు సాక్ష్యంగా నిలుస్తోంది.

**ఎన్ బీఆర్ ఫౌండేషన్ నుంచి 2605 మందికి ఫ్రీ కోచింగ్ ..!**

మిర్యాలగూడ నియోజకవర్గంలోని పేద, మధ్య తరగతి ఫ్యామిలీలకు చెందిన నిరుద్యోగ యువత ప్రభుత్వ కొలువుల్లో, ప్రైవేట్ సెక్టార్లలో స్థిరపడేల సహకారం అందిస్తే ఆ ఫ్యామిలీలకు మెరుగైన భవిష్యత్ ఉంటుందని క్షేత్రస్థాయి పర్యటనల్లో గుర్తించిన ఎన్ బీ ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ నల్లమోతు సిద్ధార్థ మొదట 2018 జూలై 1 వ తేదీన వీఆర్వో జాబ్స్ నోటిఫికేషన్ల వేళ 600 మందికి ఉచితంగా భోజన సదుపాయం, స్టడీ మెటీరియల్ అందించి ఫ్రీ కోచింగ్ ను స్టార్ట్ చేసిండ్రు. నాటి నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పలు దఫాలుగా విడుదల చేసిన వివిధ జాబ్, పోటీ పరీక్షల నోటిఫికేషన్లకు అనుగుణంగా ఎస్ఐ, కానిస్టేబుల్, గ్రూప్ 2,3,4 సహా టెట్, స్కూల్ అసిస్టెంట్, ఎస్ జీటీ, పాలిసెట్ పరీక్షలకు ఫిజికల్ ట్రైనింగ్ తో పాటు నిపుణులైన సబ్జెక్ట్ అధ్యాపకులతో ఎన్ బీఆర్ ఫౌండేషన్ ద్వారా ఈ ఏడాది 2023 మే 16 వరకు మొత్తం 2605 మంది యువతకు, స్టూడెంట్స్ కు 486 రోజుల పాటు ఫ్రీ గా ఫుడ్ ఇచ్చి కోచింగ్ ను అందించారు. ఇక్కడి ఎన్ బీఆర్ ఫౌండేషన్ ద్వారా శిక్షణ పొందిన వారిలో 29 మంది కానిస్టేబుల్స్, ఐదుగురు ఎస్ఐలు, ముగ్గురు వీఆర్వోలు, మరో నలుగురు పంచాయితీ కార్యదర్శులుగా జాబ్ లను దక్కించుకోవటం గమనార్హం. ప్రభుత్వ జాబ్ లకు ప్రిపేర్ కావాలంటే హైద్రాబాద్, ఇతర ప్రాంతాలకు వెళ్లి ఆర్థిక భారం మోయలేక అష్టకష్టాలు పడే పేద, మధ్య తరగతి ఫ్యామిలీల యువకులకు ఎన్ బీ ఆర్ ఫౌండేషన్ ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ కలలను సాకారం చేసుకునేందుకు కేరాఫ్ గా మారింది.

**ప్రైవేట్ సెక్టార్లలో యువతకు ఉపాదికి జాబ్ మేళాలు..!**

ప్రస్తుత కాంపిటీషన్ లో కొద్ది మార్కులతో ప్రభుత్వ కొలువులను చేజార్చుకుంటున్న యువతతో పాటు ప్రతిభ ఉన్నప్పటికి జాబ్స్ ఇచ్చే కంపెనీలను అప్రోచ్ అయ్యే విధానం తెలియక మరోవైపు కుటుంబ పోషణ భారం మీద పడుతున్న వేళ తీవ్రమైన ఆందోళనకు గురవుతున్న స్థానిక యువతకు సరైన ఉపాధి అవకాశాలను అందించి ఆసరాగా నిలవాలన్న లక్ష్యంతో ఎన్ బీ ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ సిద్ధార్థ బెంగుళూరు, హైద్రాబాద్ లోని ప్రముఖ కంపెనీ ప్రతినిధులతో 2017 మార్చి 17వ తేదీన మిర్యాలగూడ పట్టణ కేంద్రంలోని వాసవి భవన్ లో జాబ్ మేళా ఏర్పాటు చేసిండ్రు. అదే ఏడాది మే నెలలో నాగార్జున కళాశాల ప్రాంగణంలో అదే విధంగా 2021 అక్టోబర్ 9వ తేదీన ఇక్కడి నందిపాడు బృందావన్ గార్డెన్స్ లో టెన్త్, ఐటీఐ, ఇంటర్, డిగ్రీ, పీజీ, ఫార్మా, ఇంజనీరింగ్ డిప్లొమా, సాఫ్ట్ వేర్ విభాగాల్లో నిర్వహించిన జాబ్ మేళాల్లో సుమారు 8 వేల మంది నిరుద్యోగ యువత హాజరు కాగా వీరికి ఉచిత భోజన, వసతి సదుపాయం కల్పించింది ఎన్ బీఆర్ ఫౌండేషన్. ఈ జాబ్ మేళాల ద్వారా లోకల్ ఏరియాకు చెందిన సుమారు 1500 నుంచి 2 వేల మంది నిరుద్యోగ యువత ప్రైవేట్ సెక్టార్ లో స్థిరపడటం విశేషం. తాజాగా విడుదలైన ఎస్ఐ ఫలితాల్లో ఇదే ఎన్ బీ ఆర్ ఫౌండేషన్ నుంచి శిక్షణ పొందిన ఖమ్మంపాటి సతీష్ ఏఆర్ ఎస్ఐగా కొలువు సాధించిన సంగతి విధితమే. దామరచర్ల మండలం బెట్టెతండాకు చెందిన లావూరి మహేష్ కు ఐఐటీలో 689 ర్యాంకు రాగా ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఫౌండేషన్ నుంచి రూ. 50 వేలు ఆర్థిక సాయం అందజేసిండ్రు. పేద విద్యార్థులకు ఫౌండేషన్ స్కాలర్ షిప్ లను, ల్యాబ్ టాప్ లను ఇస్తున్న విషయం తెలిసిందే. ఈ ప్రాంత వాసులకు విస్తృత సేవలను అందించే లక్ష్యంతో మొదలైన ఎన్ బీ ఆర్ ఫౌండేషన్ విద్య, వైద్యం, ఆహారం, ఇతర సామాజిక సేవలకు విస్తరించి ప్రాంత ప్రజల ప్రశంసలు పొందుతోంది. రాష్ట్ర ప్రజలే భవిష్యత్తే లక్ష్యంగా ఉద్యమం సాగించిన సీఎం కేసీఆర్ పోరాట స్ఫూర్తికి యువ మంత్రి కేటీఆర్ తో పాటు ఇతర మినిస్టర్లతో కలిసి సాగిస్తున్న పాలనకు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు తీరును ఆదర్శంగా తీసుకుని ఫౌండేషన్ ను కొనసాగిస్తున్నట్లు ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర రావు యువనేత సిద్ధార్థ స్పష్టం చేసారు.



**కోచింగులకే కోటి ఖర్చు..!**

ఎన్ బీ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2018 లో వీఆర్వో పరీక్షల నోటిఫికేన్ల వేళ 600 మందితో ప్రారంభమైన శిక్షణ శిబిరం వరకు నిపుణులైన ఫ్యాకల్టీతో బోధన సాగిందని ఫౌండేషన్ సభ్యులు చెప్పారు. ఈ ఏడాది మే 16 వరకు మొత్తం 2605 మందికి భోజనం, స్టడీ మెటీరియల్ అందించినట్లు చెప్పారు సభ్యులు చెప్పారు. యువత ప్రభుత్వ జాబ్ ల్లో ప్రైవేట్ సెక్టార్లో స్థిరపడే లక్ష్యంతో శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. ఈ కోచింగ్ నిర్వహణకు సుమారు రూ. కోటి వరకు ఖర్చు అయిందని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. పేద కుటుంబాల ఆర్థిక అభివృద్ధి, సామాజిక గుర్తింపుకు ఫౌండేషన్ తన సేవలను కొనసాగిస్తుందని తెలిపారు.

**ఎన్ బీ ఆర్ ఫౌండేషన్ పేద నిరుద్యోగులకు వరం..!**

**సిద్ధన్న ప్రతి ఫోన్ కు రిస్పాన్స్ ఇచ్చి మెటీరియల్ ఇచ్చారు ఏఆర్ ఎస్ఐ సతీష్,చిల్లాపురం**



మాది మిర్యాలగూడ మండలం చిల్లాపురం గ్రామం. మా పేరెంట్స్ బక్కయ్య, కళమ్మ వ్యవసాయ కూలీలు. 2018లో కానిస్టేబుల్ పరీక్ష రాస్తే 2 మార్కులతో మిస్ అయింది. మా ఫ్రండ్స్ ద్వారా ఎన్ బీ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫ్రీ కోచింగ్ ఇస్తున్నట్లు తెలిసింది. 2021 నుంచి ఫౌండేషన్ కు వెళ్తున్న...అక్కడే ఫ్రీ ఫుడ్ ఎస్ఐ, పీసీ జాబ్ లకు కోచింగ్ ఇచ్చారు. నిపుణులైన ఫ్యాకల్టీ ఇచ్చిన కోచింగ్ మాకు ఉపయోగపడింది. ఫౌండేషన్ ఛైర్మన్ సిద్ధన్న మా ప్రతి ఫోన్ కు రెస్పాన్స్ ఇచ్చి స్టడీ మెటీరియల్ ఇచ్చారు. మా లాంటి పేదలకు ఎన్ బీ అర్ ఫౌండేషన్ వరం. మళ్లీ ఎమ్మెల్యే గా భాస్కర్ రావే గెలుస్తారు. సిద్ధార్థ ఇతర పనుల్లో ఎంత బిజీ ఉన్న మా కోచింగ్ విధానం ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తూ మాకు ఎంతో సహకరించారు. వారు ఇచ్చిన స్ఫూర్తితో జాబ్ లో స్థిర పడ్డాక పేద విద్యార్థులకు మా వంతు సహకారం అందిస్తం.

**ఇటీవల నాకు ఏఆర్ ఎస్ఐ వచ్చింది ఆనందంగా ఉంది.**



నా పేరు ఉమామహేశ్వరి మాది మిర్యాలగూడ. ప్రస్తుతం యాంటీ వుమెన్ ట్రాఫికింగ్ లో ఎస్ఐగా పని చేస్తున్నాను. 2018 లో జాబ్ నోటిఫికేషన్ రిలీజ్ కాగా ఏదైనా ఒక జాబ్ కొట్టాలని ఎన్ బీ ఆర్ స్టార్ట్ చేస్తున్నట్లు అక్కడికి వెళ్లా. ఫ్రీ కోచింగ్ కు టెస్ట్ కు కండక్ట్ చేసిండ్రు. టాపర్ గా వచ్చాను.కాన్ఫిడెన్స్ పెరిగింది. బెస్ట్ ఫ్యాకల్టీతో బెస్ట్ మెటీరియల్ ను ఇచ్చి భోజన వసతి కల్పించి గ్రాండ్ టెస్టులను కండక్ట్ చేశారు. ఫ్రీ కోచింగ్ సెంటర్ ను ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు విజిట్ చేస్తూ ఎంతో మోటివేట్ చేసారు.అదే ఏడాది విడుదలైన జాబ్ నోటిఫికేషన్ లలో ఎంబీఆర్ ఫౌండేషన్ ద్వారా నేను చదువుకొని ఐదు జాబ్ లను సాధించాను. నియోజకవర్గ యువతకు ఎంతో మేలు చేస్తున్న ఎమ్మెల్యే భాస్కర్ రావు, సిధ్దూకు ప్రత్యేక ధన్యవాదాలు.

**ఎన్ బీ ఆర్ ఫౌండేషన్ ప్రాంత ప్రజలకు భరోసా..!**

**ఎన్ బీ ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ నల్లమోతు సిద్ధార్థ :**



మిర్యాలగూడ నియోజకవర్గ ప్రాంత ప్రజలకు ఎన్ బీ ఆర్ ఫౌండేషన్ భరోసాగా ఉండాలన్నదే మా లక్ష్యం. 2016 లో కృష్ణా పుష్కరాల వేళ ఫౌండేషన్ ను స్టార్ట్ చేసినం. ఈ ప్రాంత యువత ప్రభుత్వ కొలువులు సాధించి స్థిర పడాలన్నదే మా ఆకాంక్ష. అందుకు అనుగుణంగానే ఫ్రీ కోచింగ్ ప్రారంభించాం. మొత్తం 2605 మంది ఫౌండేషన్ ద్వారా శిక్షణ పొందారు. వైకుంఠ రథం ఏర్పాటు ఇతర సేవలకు స్టార్ట్ చేసినం. సేవలను మరింత విస్తరిస్తం. పేద వర్గాల యువత ఉన్నత స్థానాలకు చేరుకోవాలి.అందుకు సంపూర్ణ సహకారం అందిస్తాం.

# శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించిన ముఖ్యమంత్రి ఆశయాలను సాధించాలి

(మొదటి పేజీ తరువాయి)

..ఆదేశాలు ఇవ్వడం జరిగింది. దీనిని కోర్టులకు వెళ్లి ఆపే ప్రయత్నం చేసింద్రు చాలా నుంది. ఇదే కాదు ఈరోజు ఇంటింటికి మంచినీళ్లు ఇచ్చి, మూడున్నర కోట్ల మంది ఆరోగ్యాన్ని కాపాడేందుకు తీసుకువచ్చిన అత్యంత అద్భుత పథకం మిషన్ భగీరథ కార్యక్రమాన్ని కూడా ఆపడానికి ప్రయత్నం చేశారు. ఇవ్వాళ తెలంగాణను అత్యంత నాగరికమైన ప్రాంతంగా నిలబెట్టడానికి ఉపయోగపడే, కరువు నుండి శాశ్వతంగా పీడను విరగడ చేసే, తెలంగాణను శాశ్వతంగా పచ్చదనంతో నింపే అద్భుత ప్రాజెక్టు కాళేశ్వరంపై కూడా కేసులు వేసి చివరి క్షణం దాకా ఆపడానికి ప్రయత్నం చేశారు. తెలంగాణకు ఉపయోగపడే పని చేయకపోగా ఎక్కడ వీలైతే అక్కడ తెలంగాణకు ఉపయోగపడే పనులకు భంగం కలిగిస్తూ పచ్చగా ఉన్న తెలంగాణను అక్కడ కలిపి తెలంగాణను ఎడారి ప్రాంతంగా చేసి, ప్రత్యేకించి వ్యవసాయ రంగంలో వెల్లివిరిసిన ఉమ్మడి నల్లగొండ జిల్లాను రెండు నదుల నీళ్లలో హక్కుండి ఒక్క చుక్క నీరు కూడా నీళ్లివ్వక ఫ్లోరిన్ వ్యాధికి మనల్ని అప్పగించి రెండున్నర లక్షల మంది పైగా నల్లగొండ బిడ్డలు నాశనమవడానికి కారణమైన వాళ్లు, ఒక దశలో ఐక్యరాజ్య సమితి భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రాంతంలో వున్న నల్లగొండ జిల్లా మీరు మంచినీరు, సాగునీరు ఇవ్వక ఇవే పరిస్థితులు కొనసాగితే అతి తొందరలోనే నిర్మానుష్యవమౌతుందని, నో మ్యాన్ జోన్ గా మారుతుందని చేసిన హెచ్చరికలను కూడా ఆనాటి పరిపాలకులు పట్టించుకోలేదని అన్నారు. ఆ బాధలను తరిమికొట్టాలని ముఖ్యమంత్రి శాశ్వతంగా కాలువల ద్వారా నీరిచ్చి ఫ్లోరోసిస్ను తరిమెయ్యాలనే ప్రయత్నాలలో భాగంగా తీసుకొచ్చిన పాలమూరు నీటి ఎత్తిపోతల పథకాన్ని కూడా కొంతమంది కేసు వేసి ఆపడం జరిగింది. ఈరోజు మనం నిలబడ్డ భువనగిరి, ఆలేరు ప్రాంతానికి కరువు నుండి శాశ్వతంగా విముక్తి కలిగించే కాళేశ్వరం నీరందించే మల్లన్నసాగర్ ప్రాజెక్టును కూడా ఆపే ప్రయత్నం చేస్తున్నారు. ప్రతి అభివృద్ధిని అడ్డుకట్ట వేసే ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగుల జీవితాలలో రక్షణ ఇవ్వాలని, వారు చేస్తున్న కష్టానికి ప్రతిఫలం ఇవ్వాలని చెప్పి ముఖ్యమంత్రి చేస్తున్న ప్రయత్నాలను కూడా అడ్డుకోవడానికి కోర్టులలో కేసులు వేసి మీ జీవితాల్లో మట్టికొట్టే ప్రయత్నం చేస్తున్నారు. మీరందరూ కూడా జాగృత్తగా ఆలోచన చేయాలి అన్నారు. ఉద్యోగుల కష్టం వల్లనే అభివృద్ధి జరుగుతుంది, ప్రభుత్వం ప్రణాళికలు చేసినా, బడ్జెట్ ఇచ్చినా దానిని క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సింది, కార్యరూపం లోనికి తేవాల్సింది ఉద్యోగస్తులే కాబట్టి, ఆదాయం పెరుగుతున్న అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా ప్రజల జీవితాల్లో వెలుగులు కనబడాలి, అదే అసలైన అభివృద్ధి అని ముఖ్యమంత్రి ఆలోచనల వలన, ముఖ్యమంత్రి మానవీయ కోణం వలన వచ్చిన భద్రతే మీ ఉదోగాలు అని అన్నారు. ఈ రోజు జూనియర్ పంచాయితీ సెక్రటరీలను చూసి గర్వపడాలి. ఈ రోజు భారతదేశంలో ఏ అవార్డు వచ్చినా మొదటగా మనకే వస్తున్నాయంటే అందుకు కారణం పంచాయితీ సెక్రటరీలే. వారి కృషి వల్లనే ఈరోజు దేశంలో నెంబర్ వన్ రాష్ట్రంగా ముందుకు రావడం జరిగిందన్నారు. భారతదేశంలో ఏగ్రామంలో పరిశుభ్రత, పచ్చదనం, మంచినీరు, రోడ్లు ఉన్నాయంటే అది తెలంగాణనే అన్నారు. ఏ రంగం చూసినా కూడా దేశంలో 500 అవార్డులు వస్తే అందులో 450 తెలంగాణవే, ఇది మన అధికారులు చేసిన కృషి అన్నారు. ఈరోజు ముఖ్యమంత్రి నిరంతర పర్యవేక్షణ ఫలితంగా కాళేశ్వరం వంటి అద్భుత కట్టడం చూస్తున్నామని, గొప్ప గొప్ప దేశాలనే చెప్పే అమెరికా, చైనా, టెక్నాలజీలో ముందున్నామని చెప్పే జర్మనీ, జపాన్ లో కూడా చేయని విధంగా ఒక అద్భుతాన్ని సృష్టించారు మన ముఖ్యమంత్రి. కేవలం పదేళ్లలోనే అరవై సంవత్సరాల దారిద్యాన్ని పారద్రోలి తలసరి ఆదాయంలోనే తెలంగాణ ఈరోజు ముందుందంటే అది ముఖ్యమంత్రి ఆలోచనలే అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత వచ్చిన అభివృద్ధి పథంలో, పొందుతున్న దానిలో మీరందరూ భాగస్వామ్యులే కాబట్టి, కేవలం ఉద్యోగస్తులే కాకుండా ఈ రాష్ట్ర పౌరులుగా 2014 నుండి ఏముంటిమి, ఆ తరువాత ఎలా అయినాము, ముఖ్యమంత్రి ఆలోచనా విధానం ఎలా మనల్ని అభివృద్ధిలోనికి తీసుకుపోతున్నది, ఈ అభివృద్ధిని కొనసాగించాలంటే పౌరులుగా మన బాధ్యతలు ఏమిటో ఆలోచించాలని, చర్చించాలని అన్నారు. శాశ్వతమైన ఉద్యోగులుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో స్థానం సంపాదించుకోబోతున్న మీ అందరికి నా శుభాకాంక్షలని, ప్రభుత్వానికి సేవలందించాలని ముఖ్యమంత్రి కానుకగా మీకిచ్చిన ఉద్యోగాన్ని ఇష్టంగా ప్రేమతో పనిచేసి మంచి ఫలితాలు సాధించాలని, ముఖ్యమంత్రి ఆశయాలను నెరవేర్చడానికి మీరందరూ ముందుండాలని అన్నారు. పర్మనెంట్ కాని పంచాయితీ సెక్రటరీలను వారం రోజులలో వెరిఫై చేసి అందరికి ఉద్యోగాలివ్వాలని కోరుతున్నానని అన్నారు. ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇది వి.ఆర్.ఎ. ల ఎన్నో ఏళ్ల కల అని, ఉద్యోగ భద్రత కల్పించే విషయంలో గ్రామ పంచాయితీలలో లక్ష రూపాయల వరకు జీతం తీసుకునే స్థాయి ముఖ్యమంత్రి కల్పించారని అన్నారు. తెలంగాణ సిద్ధించాక అన్ని రంగాలలో అడుగడుగునా అభివృద్ధి జరుగుతున్నదని, ప్రభుత్వం ప్రజల వద్దనే దగ్గరగా వుండాలని కొత్త గ్రామ పంచాయితీలు, మండలాలు, రెవిన్యూ డివిజన్లు, జిల్లాల ఏర్పాటుతో ప్రజల ఆశయాలను నెరవేర్చేలా అనేక పథకాలను ముఖ్యమంత్రి అమలుచేస్తున్నారని, ఈ రోజు తెలంగాణ భారతదేశంలోనే అన్ని రంగాలలో అగ్ర భాగాన వుందని అన్నారు. ముఖ్యమంత్రి మాట ఇచ్చిన విధంగా నాలుగు సంవత్సరాల సర్వీసు పూర్తి అయిన జూనియర్ పంచాయితీ సెక్రటరీలను రెగ్యులరైజ్ చేస్తున్నారని, అందరూ సేవా ధృకృథంలో పనిచేయాలని, ఒక లక్ష్యంతో తెలంగాణ తెచ్చుకున్నామని, అందరూ కలిసి పనిచేస్తున్న తెలంగాణ ఇంకా బాగుంటుందని అన్నారు. ఒక తండ్రి లాగా ముఖ్యమంత్రి అన్ని సౌకర్యాలు అందించాలనే గొప్ప ఆలోచనతో పనిచేస్తున్నారని అన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కొత్త గ్రామపంచాయితీలు, తండాలను గ్రామ పంచాయితీలుగా చేసి జూనియర్ పంచాయితీ కారదర్శులను నియమించడం జరిగిందని, తద్వారా గ్రామాలలో పల్లెప్రగతి కార్యక్రమాల ద్వారా అభివృద్ధి పనులు జరిగాయని, ఈ రోజు ముఖ్యమంత్రి నాలుగు సంవత్సరాల సర్వీసు వారిని రెగ్యులర్ చేయడం జరిగిందని, వారికి నా శుభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు. మునుగోడు శాసనసభ్యులు కూసుకుంట్ల పుభాకరరెడ్డి మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి ఏదైతే చెప్పారో ఏ ప్రభుత్వం కూడా చేయని సాహసోపేతంగా తెలంగాణ వస్తే అన్ని విధాలుగా బాగుపడతామని, మన ఉద్యోగాలు, మన నిధులు అన్న దానిని నిజం చేస్తున్నారని అన్నారు. గొప్పగా ముఖ్యమంత్రి మన మీద ప్రేమతో ఉద్యోగ భద్రత కల్పించాలని ఈ రోజు ఉత్తర్వులు జారీ చేశారని, రాబోయే రోజుల్లో ఇంకా మంచి రోజులు వస్తాయని అన్నారు. తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిశోర్ మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత ముఖ్యమంత్రి ఆలోచనల నుండి ఎవరైతే కొన్ని సంవత్సరాలుగా బానిసలుగా పనిచేస్తున్న వారిని గమనించి వారిలో అర్వత ఉన్న వారిని వివిధ శాఖలలో వారి సేవలను కొనిసాగిస్తూ మంచి నిర్ణయం తీసుకోవడం అందరి అదృష్టమని, మనందరి తరపున ముఖ్యమంత్రికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానని, భారతదేశానికి తెలంగాణను ఒక దిక్సూచిగా ఉంచారని అన్నారు. జిల్లా కలెక్టరు టి వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ 61 సంవత్సరాల లోపున్న 496 మందిలో 476 మంది జిల్లాకు అలాట్ అయ్యారని, వీరందరిని ఈరోజు ప్రభుత్వ ఉద్యోగులుగా ర్యాండమైజేషన్ ద్వారా సర్దుబాటు చేయడం జరిగిందని, వీరందరికి ప్రభుత్వం నిర్ణయించిన శాఖలలో వెంటనే జాయినింగ్ ఆర్డర్స్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. 61 సంవత్సరాలు నిండిన వారికి మెడికల్ ఇన్వాలిడేషన్ చేసి వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అలాగే 4 సంవత్సరాల సర్వీసు నిండిన 56 మంది జూనియర్ పంచాయితీ సెక్రటరీలకు సాధారణ వేతన స్కేలు మంజూరు చేస్తూ పంచాయితీ కార్యదర్శి గ్రేడ్ -%×ఎ% నియామక ఉత్తర్వులు ఇస్తున్నామని, కమిటీ ద్వారా మిగతా వారికి కూడా పది రోజులలో ఉత్వరులు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు టి.వీరారెడ్డి, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ భాస్కరరావు, భువనగిరి మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, ఎంపిపి నరాల నిర్మల, జడ్పిటిసి అనూరాధ, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, వి.ఆర్.ఎ లు, జె.పి.ఎస్.లు పాల్గొన్నారు.

## దాతల సహకారం మరువలేనిది

### శ్రీ లక్ష్మీనారాయణ ఆలయ చైర్మన్ లక్ష్మీ పద్మావతి శ్రీనివాసులు



**బీబీనగర్: ఆగష్టు10: (మనం న్యూస్) :** మండలంలోని వెంకిర్యాల గ్రామంలో గల శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న దాతల సేవలు మరువలేనివని ఆలయ చైర్మన్ రాచమల్ల లక్ష్మీ పద్మావతి శ్రీనివాసులు అన్నారు. హైదరాబాద్ కు చెందిన లింగ ఉషారాణిశ్రీనివాస్ దంపతులు తమ సొంత ఖర్చులు రూ. 12 లక్షల వ్యయంతో ఆలయ అన్నదాన భవన నిర్మాణానికి అవసరమ్మైన స్లాబ్ ను గురువారం వేశారు. స్లాబ్ కు సహకరించిన ఉషారాణిశ్రీనివాస్ దంపతులను ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరిగే సుదర్శన్ గారు, ఆలయ ధర్మకర్తలు బచ్చు అశోక్ కుమార్ గుప్తా, సోము రమేష్ కురుమ, దబ్బికార్ రాజేశ్వర్, ఆలయ ఈఓ నరేందర్ రెడ్డి, పురోహితులు శ్రీ యలమంచి రాజశేఖర్ శర్మ, ఆలయ అర్చకులు సముద్రాల శ్రీనాథ చార్యులు,కసిరెడ్డి పెద్ద నారాయణరెడ్డి, వార్డ్ మెంబర్ పందమోని సతీష్, జిల్కపల్లి లక్ష్మణ్, మచ్చ సహకార సంఘం అధ్యక్షులు పూస జంగిర్ , చెరుకు కుమార్,తమ్మలి ఇస్తారి యాదవ్, బూరుగుపల్లి రాజు సాగర్ , దాతలు కోడం స్వామి , జంగ బిక్షపతి, కుంభ అంజయ్య , మద్ది లక్ష్మయ్య, చింతల సుమంత్ రెడ్డి, మెరుగు లక్ష్మీనారాయణ, జంగ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు మగ్గం, పరికరాల పంపిణీ



**ఆత్మకూర్(ఎం), ఆగస్టు 10 (మనం న్యూస్):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలోని రహింఖాన్ పేట గ్రామంలో మాజీ జాతీయ హండ్ల్యూమ్ సభ్యులు కర్నాటి ధనుంజయ్య చేతుల మీదుగా చేనేత కార్మికులకు ఫ్రేమ్ మగ్గాలను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ధనంజయ్య మాట్లాడుతూ చేనేత కార్మికులు 10శాతం కడితే ప్రభుత్వం 90శాతం సబ్సిడీ ఇస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను చేనేత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివర్ సెంటర్ అధికారి శ్రీనివాస్, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పాశికంటి లక్ష్మినర్సయ్య, మోత్కూరు చేనేత సహకార సంఘం అధ్యక్షుడు జెల్ది రాములు, సర్పంచ్ దుంప వెంకటమ్మ, బిజెపి మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి నాతి బిక్షపతి, పద్మశాలి సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఎలగందుల మహేష, గాడిపెల్లి ఉదయ్ కుమార్, నాయకులు బొట్టు అబ్బయ్య, బొబ్బల ఇంద్రారెడ్డి,పొడుగు వెంకటేష్, మజ్జిగ నరేష్, జిల్లా మహిళా మోర్చ కార్యదర్శి గుర్రం చైతన్య, మండల మహిళా మోర్చ ప్రధాన కార్యదర్శి ఎడ్ల అనిత సతిరెడ్డి, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి సంతోష్, శక్తి కేంద్రం ఇంఛార్జి చంద్రమౌళి, బూత్ అధ్యక్ష కార్యదర్శులు నరేందర్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొండమడుగులో ఘనంగా ఎమ్మెల్యే పైళ్ల జన్మదిన వేడుకలు

## వాకిటి శ్రీలత చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం..



**బిబినగర్: ఆగష్టు10, (మనం న్యూస్) :** ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా గురువారం కొండమడుగు గ్రామంలోని మంగళ్ల మైసమ్మ ఆలయంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు వాకిటి శ్రీలత చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి పాల్గొని కేకును కట్ చేసి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ గౌడ్, దేవస్థాన కమిటీ చైర్మన్ దేశం శ్రీనివాస్ గౌడ్, భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీర అయిలయ్య, మాజీ జెడ్పీటీసీ, పార్టీ సీనియర్ నాయకుడు బాషబోయిన పెంటయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ వాకిటి సంజీవ రెడ్డి, మాజీ సర్పంచ్ శివగల్ల ఇస్తారి, మాజీ ఎంపీటీసీ కడెం చంద్రశేఖర్, నాయకులు గార్లపాటి కృష్ణ మూర్తి, మండల ప్రచార కార్యదర్శి పంజల రమేష్ గౌడ్, మండల కార్మిక విభాగం అధ్యక్షులు వాకిటి రాజేశ్వర్ రెడ్డి, మండల బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి దూసరి మహేష్ గౌడ్, వార్డు సభ్యులు వాకిటి సత్యనారాయణ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు పెంటబోయిన ఎట్టయ్య, మండల ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు మొల్లంరం పాండు, మాజీ కార్మికశాఖ అధ్యక్షులు శ్యామల లక్ష్మారెడ్డి , మాజీ వార్డు సభ్యులు జల్లి అంజయ్య, కడెం జంగయ్య, బీఆర్ఎస్వీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కడెం కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులు గాండ్ల బాలరాజు , ఏర్వలి లక్ష్మయ్య, భువనగిరి రాజయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు శివగల్ల నరేష్, మాజీ గ్రామశాఖ అధ్యక్షులు కడెం జంగయ్య, గ్రామశాఖ బీసీ అధ్యక్షులు పొన్న శ్రీనివాస్, నాయకులు ఏర్వుల ముత్యాలు, ఆరుముల్ల జహంగీర్, భువనగిరి బాల్ నరసింహ, భువనగిరి బాలరాజు, అయింత శ్రీకాంత్, గాండ్ల కృష్ణ, కడెం కిరణ్ కుమార్, ఉప్పల అంజయ్య, మంద భాస్కర్, కడెం కుమార్, ఉప్పల కృష్ణమాచారి, దొడ్డి జంగయ్య, చీర నగేష్, చిన్నగల్ల శంకర్, కడెం కృష్ణ కుమార్,మోత్కుపల్లి దుర్గ ప్రసాద్, చిన్నగల్ల లక్ష్మణ్, కాడిగల్ల బాబు, వట్నాల రామారావు, యువజన విభాగం అధ్యక్షుడు కడెం విక్రమ్, బత్తుల హరి శంకర్, గంజి శివ, గంజి రాము, కొందోజు శ్రీకాంత్ చారి, పెంటబోయిన కార్తిక్, బత్తుల సాయి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలను పథకాల పేరుతో మోసం చేస్తున్న సర్కార్: నూకల గోపాలస్వామి యాదవ్



**అనంతగిరి,ఆగష్టు 10మనం న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ప్రజలను కొత్త కొత్త పథకాల పేరిట మాయమాటలు చెప్పి మోసం చేస్తున్న వైనం నేడు యావత్ తెలంగాణ సమాజం గమనిస్తుంది అని బహుజన్ సమాజ్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు నూకల గోపాలస్వామి యాదవ్ అన్నారు.గురువారం అనంతగిరి మండల కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త పథకాలు తీసుకొస్తున్నామని చెబుతున్నారు కానీ ఇలాంటి మాయమాటలు ప్రజలు వినే స్థితిలో లేరు అని అన్నారు.మొన్న దళిత బంధు ఏమాయే,నిన్న బీసీ బంధు ఏమాయే,నేడు గృహలక్ష్మి అని మరో కొత్త నాటకానికి తెరతీసిన ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపే సమయం దగ్గరలోనే ఉన్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల ఉపాధ్యక్షులు ఉపేందర్,ప్రధాన కార్యదర్శి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలి



**ఆత్మకూర్(ఎం), ఆగస్టు 10 (మనం న్యూస్):** ఈనెల14 వ తేదీన ఆలేరు లో జరుగబోయే మాదిగల విశ్వరూప మహాసభ యాదాద్రి భువనగిరి జిల్లా సన్నాహక సదస్సును జయప్రదం చేయడం కోసం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం మోటాకొండూర్ మండలం ముత్తిరెడ్డి గూడెం గ్రామం లో ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం నిర్వహించడం జరిగింది. ఆలేరు లో జరిగే సదస్సుకు మహాజన నేత మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరు కాబోతున్నారని మండలం లోని అన్ని గ్రామాల ప్రాతినిథ్యం ఉండే విధంగా సదస్సుకు హాజరు కావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ సమావేశం లో ఎం ఎస్ పి జిల్లా కో ఆర్డినేటర్ నల్ల చంద్ర స్వామి మాదిగ, ఏం ఎస్ ఎఫ్ జిల్లా కో కన్వీనర్ నల్ల బాలరాజు మాదిగ, సీనియర్ నాయకులు ఆడేపు శ్రీనివాస్ మాదిగ, గందమల్ల నర్సింహ్మా (నాని) మాదిగ, ఆడేపు స్వామి మాదిగ,గంధమల్ల పాండు మాదిగ, ఆడేపు మధు మాదిగ, ఆడేపు బన్నీ మాదిగ, సిహెచ్ ఉప్పలయ్య మాదిగ, ఆడెపు నరేష్ మాదిగ, సోములు మాదిగ, భిక్షపతి మాదిగ, యాదగిరి మాదిగ, బాబు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఐజేయు జాతీయ ఉపాధ్యక్షులు ఇస్మాయిల్ జన్మదిన వేడుకలు..

- జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషిచేసిన వ్యక్తి ఇస్మాయిల్
- జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్, టీ డబ్ల్యు జె హెచ్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి హరికిషన్



**కోదాడ,ఆగష్టు10 మనం న్యూస్:** ఐజేయు యూనియన్ జాతీయ ఉపాధ్యక్షులు ఇస్మాయిల్ జన్మదిన వేడుకలను కోదాడ ఎలక్ట్రానిక్ ,ప్రింట్ మీడియా ఆధ్వర్యంలో గురువారం స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు.సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్,టియు డబ్ల్యు జే హెచ్ 143 యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి హరికిషన్,ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు పడిశాల రఘు,టీయు డబ్ల్యు జె హెచ్ 143 యూనియన్ నియోజకవర్గ అధ్యక్షులు వంగవీటి శ్రీనివాసరావు కేక్ కట్ చేసి తోటి జర్నలిస్టు మిత్రులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కష్టకాలంలో ప్రతి జర్నలిస్టుకు అండగా నిలబడిన వ్యక్తి ఇస్మాయిల్ అని కొనియాడారు. కరోనా కష్టకాలంలో కరోనాతో బాధపడుతున్న జర్నలిస్టులకు ప్రభుత్వం తరపున సహాయం అందేలా కృషి చేశారని పేర్కొన్నారు. అంతేకాకుండా రోడ్డు ప్రమాదంలో రాష్ట్రంలో ఏ గ్రామీణ ప్రాంత విలేకరి గాయపడ్డ వెంటనే సదరు ఆసుపత్రికి కానీ ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించి వారికి హెల్త్ కార్డు నుండి వైద్యం త్వరితగతిన అందేలా కృషి చేసే వారిని గుర్తు చేశారు.ఏ జర్నలిస్టు మిత్రుడు ఫోన్ చేసిన వెంటనే ఫోన్ రిసీవ్ చేసి సమస్య అడిగి తెలుసుకునే వారని, జిల్లాలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించడంలో ఆ నియోజకవర్గ ఎమ్మెల్యేల మీద తీవ్ర ఒత్తిడి తీసుకువచ్చి స్థలాల మంజూరయ్యేలా కృషి చేశారన్నారు. జర్నలిస్టులకు అండగా నిలబడుతున్న ఇస్మాయిల్ భవిష్యత్తులో మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పూర్ణచంద్రరావు, రమేష్ ,శ్రీకాంత్,సురేష్, వెంకటనా రాయణ, గోపాల ",గోపి,శ్రీను,శ్రీహరి ,నరేష్,నజీర్,బసవయ్య,షాకీర్,హరీష్, మహమూద్, అత్తాబ్, అతహార్,సైదులు పాల్గొన్నారు.

## డీసీసీ నూతన అధ్యక్షులుగా అండెం సంజీవ రెడ్డి



**ఆత్మకూరు(ఎం), ఆగస్టు 10 (మనం న్యూస్) :** యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నూతనంగా నియామకం అయిన అండెం సంజీవ రెడ్డిని మరియు వారితో పాటు వచ్చిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బీర్ల ఐలయ్యకు మండల పార్టీ ఆధ్వర్యంలో మండల ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి స్వాగతం పలికి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు అండెం సంజీవ రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా అందరం కలిసి పని చేద్దాం అని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్, పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు జన్నాయికోడె నగేష్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కందటి అనంత రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, సర్పంచ్ కొమిరెల్లి రాం రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, నాయకులు కట్టెకోల హన్మంతు గౌడ్, భాషబోయిన పాపయ్య, బత్తిని ఉప్పలయ్య గౌడ్, దేవిరెడ్డి శంకర్ రెడ్డి, కందడి దశరథ రెడ్డి,మాలి శంకర్ రెడ్డి, బొంత అంజయ్య, ఏనుతల నగేష్, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు చిత్తర్ల అనిల్, గుండేగాని కిరణ్, యాస సుభాష్ రెడ్డి, పైళ్ళ మహేష్, దిగోజు భరత్ తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం నూతన అధ్యక్షులుగా మంటిపెల్లి వెంకటేష్ యాదవ్ ఎన్నిక



**ఆత్మకూర్(ఎం), ఆగస్టు 10 (మనం న్యూస్):** పల్లెర్ల శ్రీకృష్ణ యాదవ ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం ఎన్నికలు గురువారం నిర్వహించారు. అధ్యక్షులుగా మంటిపెల్లి వెంకటేష్ యాదవ్ ఎన్నికైయ్యారు. ఉపాధ్యక్షులుగా బండి ఐలయ్య యాదవ్, కార్యదర్శిగా కన్నబోయిన మహేష్ యాదవ్ ఓటింగ్ ద్వారా మెజారిటీతో గెలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికైనవారు మాట్లాడుతూ యాదవ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని, యాదవ సోదరులందరికీ అందుబాటులో ఉంటూ వారికి ఏ కష్టం వచ్చినా ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా వారిలో ఒక కుటుంబ సభ్యులుగా వారి సమస్యలను మా సమస్యలుగా భావించి ఎల్లవేళలా వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. మా ఎన్నికకు సహకరించిన యాదవ సంఘం బంధువులు కుటుంబ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుణవేణి సైదులు యాదవ్, మచ్చగిరి యాదవ్, రవి కుమార్ యాదవ్, నాగరాజు యాదవ్, మధు యాదవ్, శ్రీశైలం యాదవ్, మల్లేష్ యాదవ్, యాదిమల్లు యాదవ్, శ్రీశైలం యాదవ్, మధు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పాందరి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు



**గుండాల,** మండలంలోని బ్రాహ్మణ పెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉట్ల పాందరి మృతి పార్టీకి తీరని లోటని డిసిసి అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి అన్నారు గురువారం రోజున పాందరి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు ఆయన వెంట టి పి సి సి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య జిల్లా నాయకులు ఈరసరపు యాదగిరి పార్టీ మండల అధ్యక్షుడు ఏలూరి రామ్ రెడ్డి లింగాల భిక్షం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

- బీఆర్ఎస్ పార్టీతోనే పేదలకు మేలు
- బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలోకి వలసలు
- నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**చిట్యాల, ఆగస్ట్ 10(మనం న్యూస్):** బీఆర్ఎస్ తోనే పేద ప్రజలకు మేలు జరుగుతుంది అని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు మరియు పలు వార్డుల నుండి పార్వార్డ్ బ్లాక్ పార్టీ ముఖ్య నేత, కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుండి 200 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలోకి చేరిన నాయకులకు గులాబీ కండువాలను కప్పి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువకులకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుంది అని ఆయన అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం అని ఆయన తెలిపారు.గులాబీ జెండాతో తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నరు అని ఆయన అన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధిని చూసి ప్రజలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ప్రతీ కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతీ కార్యకర్త క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసి నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. పార్టీలో చేరిన వారిలో బొలుగూరి సైదులు రాధిక(సింహం గుర్తు) మోత్కూర్ వెంకన్న ,ఈశ్వర్ బొలుగూరి శంకరయ్య యాదమ్మ,సిలివేరు లింగమ్మ, బైరు మంగమ్మ, ముకురం, జిట్ట నరేష్, సైదులు , మల్లేష్, శ్రీను,పాల నరేష్, తండ విష్ణు, గణేష్ దివ్య,శిరీష,రాధ,పరిధ బేగం, మేడి నరసింహ,మీసల అశోక్,చేపూరి సైదులు,కననబొయిన శీను,రామ్, చారి, కిష్ట, శ్రీకాంత్, అండాలు,సుజాత, నరేష్, వెంకన్న కుక్కల శ్రీను తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపాలిటీ చైర్మన్ కోమటి రెడ్డి చిన్న వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య , వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి , సింగిల్ విండో వైస్ చైర్మన్ మెండే సైదులు,పొన్నం లక్ష్మయ్య గౌడ్, జిట్ట చంద్ర కాంత్,జగిని బిక్షం రెడ్డి, చిత్రగంటిప్రవీణ్, ఆవుల ఆనంద్, టిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మేడిరాజు జాల ప్రకాష్ ఉన్నారు.

## ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ఇంగ్లీష్ లెక్చరర్ కు డాక్టరేట్



**నల్గొండ, ఆగస్టు 10 (మనం న్యూస్ ):** నల్లగొండ జిల్లాలో గల ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ఇంగ్లీష్ అధ్యాపకులు శ్రీ మల్లికార్జున్ కు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో గల మోనాడు యూనివర్సిటీ నుండి ఇంగ్లీష్ సబ్జెక్టులో పీహెచ్డీ అవార్డు కావడం జరిగింది. ఆన్ ఎనలిటికల్ స్టడీ ఆన్ ఎక్స్ప్లోరింగ్ ఫెమినైన్ సప్రెషన్ అండ్ ప్యాట్రియార్కి ఇన్ ద ఇండియన్ సొసైటీ విత్ ద హెల్ప్ ఆఫ్ సెలెక్టెడ్ ఫిమేల్ ఆథర్స్ అని టాపిక్ లో డాక్టర్ అజిత్ కుమార్ సూపర్ విజన్ లో పి.హెచ్.డి చేయడం జరిగింది. తన పీహెచ్డీకి సహకరించిన ప్రిన్సిపాల్ గారికి మరియు డిపార్ట్మెంట్ సభ్యులకు ఇతర అధ్యాపక బృందానికి మల్లికార్జున్ తన యొక్క కృతజ్ఞతలు తెలియజేశాడు . ఇంగ్లీష్ సబ్జెక్టులో తమ కాలేజీకి చెందిన మల్లికార్జున్ కు డాక్టరేట్ అవార్డు కావడం తో ప్రిన్సిపల్ శ్రీ ఘన్ శ్యామ్ శర్మ గారు మల్లికార్జున్ కి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ మంజుల మేడం దేవవాని మేడం లైబ్రేరియన్ డాక్టర్ రాజారామ్ రవిచంద్ర భాస్కర్ రెడ్డి నరేష్ శ్రీనివాస్ రెడ్డి బిక్షమయ్య యాదగిరి తదితరులు పాల్గొన్నారు మల్లికార్జున అభినందించారు.

## మేడి రాంనర్సయ్యను పరామర్శించిన మాజీ జెడ్పిటిసి



**ఆత్మకూర్(ఎం), ఆగస్టు 10 (మనం న్యూస్) :** జిల్లా గ్రంధాలయ సంస్థ డైరెక్టర్ మేడి రాంనర్సయ్య అనారోగ్యం తో హైదరాబాద్ సాయి సంజీవిని హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. వారిని మాజీ జడ్పిటిసి ప్రతి కంట పూర్ణచందర్ రాజు గురువారం పరామర్శించడం జరిగింది.

# నాకు జరిగిన అన్యాయానికి కారకులు ఎవరు?

- 10 వతరగతి విద్యార్థి గొలనుకొండ శ్రవణ్ ఆవేదన.. - గాంధీజీ విద్యార్థికి రీకౌంటింగ్ లో 10/10 శాతం% మార్కులు... - విద్యార్థికి అభినందనలు....



**చండూరు ఆగస్టు 10 (మనం న్యూస్ ):** స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు చెందిన గొలనుకొండ శ్రవణ్ రేగట్ట గ్రామంలో ఒక నిరుపేద వ్యవసాయ కుటుంబంలో జన్మించాడు. అతని తండ్రి వెంకన్న కొడుకు తెలివితేటలను గమనించి ప్రైవేట్ పాఠశాలలో చదివిస్తే మంచి మార్కులు వస్తాయన్న ఉద్దేశంతో చదివించాడు. మార్చి 2023 లో జరిగిన పదో తరగతి ఫలితాల్లో 9.8 గ్రేడ్ పాయింట్లను విద్యార్థి సాధించాడు. ఎప్పుడు స్కూల్ టాపర్ గా ఉండే శ్రవణ్ 10 గ్రేడ్ పాయింట్లు రాకపోవడం ఏమిటని గమనించిన పాఠశాల యాజమాన్యం విద్యార్థికి తెలుగులో 10 పాయింట్స్ కు 9 పాయింట్స్ ఎలా వచ్చాయని రీకౌంటింగ్ కై బోర్డ్ ఆఫ్ ఎస్ఎస్సి కి దరఖాస్తు చేసుకున్నారు. అట్టి రీ-కౌంటింగ్ సమాధాన పత్రము జిరాక్స్ కాపీ పోస్టులో బుధవారం సాయంత్రం రాగా.... అది తెరిచి చూసేసరికి తెలుగులో పార్ట్ -ఎ లో 60 మార్కులకు 57 మార్కులుని, పార్ట్- బి లో 20 మార్కులకు 19 మార్కులను మొత్తం మార్కులు 66 అని ఉంది. మొత్తం మార్కులు 76 అయితే 66 గా వేసాము, నీ మార్కులు 76 ఇంటర్నల్ మార్కులు 20 కలిపితే మొత్తం 96 మార్కులతో 10/10 శాతం% సాధించావని మెమోను, లెటర్ ను పంపించారు. గాంధీజీ విద్యాసంస్థలలో గురువారం రోజు ఉదయం అభినందన కార్యక్రమం నిర్వహించి శ్రవణ్ ను శాలువా, జ్ఞాపకాలతో విద్యాసంస్థలు చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఘనంగా సన్మానించి, మాట్లాడుతూ తెలివైన విద్యార్థి గొలనుకొండ శ్రవణ్ ఈరోజు అన్ని అవకాశాలు కోల్పోయాడని, ఇటువంటి పొరపాట్లు జరగకుండా విద్యాశాఖ చర్యలు తీసుకోవాలని కోరారు. సన్మానం అనంతరం విద్యార్థి గొలనుకొండ శ్రవణ్ మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాలు మొదటగా ప్రకటించినప్పుడు 10/10 జీ.పీ.ఏ. వచ్చి ఉంటే రజక కులంలో పుట్టిన నాకు బీసీ రిజర్వేషన్ ద్వారా బాసరలో ట్రిబుల్ ఐటీ సీటు వచ్చేదని లేదా ప్రైవేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఫ్రీ సీట్ వచ్చి ఉండేదని అవన్నీ ఈరోజు నేను కోల్పోయానని, నేను బాగా చదువుతాననే నమ్మకంతో మా అమ్మానాన్నలు అప్పులు చేసి చదివిస్తున్నారని, పేపర్లు దిద్దే ఉపాధ్యాయుల పొరపాటు వలన నేను ఈరోజు అన్ని అవకాశాలను కోల్పోయానని, భవిష్యత్తులో నాలాంటి పరిస్థితి ఏ విద్యార్థికి రాకూడదని, నాకు జరిగిన అన్యాయానికి బాధ్యులు ఎవరు ? అని ప్రశ్నించాడు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు, శ్రద్ధ వహించి తప్పులు చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని కోరారు.

## గృహలక్ష్మి దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ



**చండూర్- ఆగస్టు 10 (మనం న్యూస్) :** ప్రభుత్వం చేపట్టిన గృహలక్ష్మి పథకానికి లాస్ట్ డేట్ అంటూ ఏమీ లేదని ఇది నిరంతరంగా కొనసాగుతుందని టిఆర్ఎస్ రాష్ట్ర సమితి నాయకుడు చండూరు మున్సిపల్ కౌన్సిలర్ అనెపర్తి శేఖర్ గురువారం నాడు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ పథకానికి గడువు సమయాన్ని పెంచాలని కోరుతూ అనేక చోట్ల లబ్ధిదారుల నుంచి వినతుల వెలువ కొనసాగడంతో మంత్రి జగదీశ్వర్ రెడ్డి స్పందించారు. దీనిపై ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని సూచించారు. మొదటి విడతలో భాగంగా నియోజకవర్గంలో 3,000 మందికి పథకం వర్తిస్తుందని ఆయన అన్నారు.

# మొరం పనులు పరిశీలిస్తున్న ఏఈ రామకృష్ణ



**మునుగోడు ఆగష్టు 10(మనం న్యూస్) :** మండల కేంద్రంలోని రావిగూడెం గ్రామంలోని ఏస్ డి ఎఫ్ నిధుల ద్వారా చేపట్టిన మట్టి (మొరం) సీసీ పనులను త్వరగా పూర్తి అయినా సందర్భంగా గురువారం రోజున మునుగోడు ఏ ఈ రామకృష్ణ పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కేటాయించిన ఎస్ డి ఎఫ్ నిధులు ద్వార 20 లక్షలు రూపాయల పనులను ఉప సర్పంచ్ గుర్రం అంజయ్య పూర్తి చేశారు త్వరగా పనులు పూర్తి అయినందుకు గాను హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా గ్రామానికి మంజూరైన ఎన్ ఆర్ జిఎస్ నిధులు 10 లక్షల సిసి రోడ్లను 20 ల క్ష ల గ్రామ పంచాయతీ భవనాన్ని కూడా పూర్తి చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు వరికుప్పల హనుమంత్ వార్డ్ మెంబర్ ఉడుత శ్రీశైలం జక్కలి మల్లయ్య దాసరి పరమేష్ పాల్గొన్నారు.

## మిత్రుడి కుటుంబాన్ని పరామర్శించిన మిత్రబృందం



**చిట్యాల, ఆగస్ట్ 10(మనం న్యూస్ ):** చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన మందుగుల చినరాజయ్య అకాల మరణం చెందడం జరిగింది. తండ్రిని కోల్పోయిన మందుగుల చిన వెంకన్న పదవ తరగతి 1994-95 బ్యాచ్ స్నేహితులు కలిసి అతని కుటుంబానికి మనోధైర్యం కల్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సీఐ గంగుల నరసింహ, కంచర్ల యువసేన జిల్లా అధ్యక్షుడు రూపాని రామచంద్రం, సుంకరి శ్రీనివాస్, గురుజ లింగయ్య, రూపని వెంకటేశం, జాల నరసింహ, గుణగంటి వెంకన్న, ఐత రాజు యాదగిరి, సుంకరి వెంకటయ్య,కవిత, రూప, సుజాత హాజరైనారు

# తెలంగాణలో బహుజన రాజ్యం రావాలి:డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్

-గ్రూప్-2 పరీక్షను వాయిదా వేయాలి
-అధికారంలోకి వస్తే ప్రతి శాఖలో షాడో మంత్రులను నియమిస్తాం
-జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగాలు భర్తీ చేస్తాం



**నల్గొండ, ఆగస్టు 10 (మనం ప్రతినిధి ) :** రాష్ట్రంలో బీఎస్పీ అధికారంలోకి వచ్చిన వెంటనే బడ్జెట్ లో విద్యకు 60 వేల కోట్లు కేటాయించి, తెలంగాణ విద్యా వ్యవస్థను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, స్వేరోస్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం నల్లగొండ జిల్లా కేంద్రంలో స్వేరోస్ స్టూడెంట్ యూనియన్ (%ూాఖ%) ఆధ్వర్యంలో జరిగిన బహుజన విద్యార్థి గర్జనకు ముఖ్య అతిథిగా హజరై ప్రసంగించారు.కేసీఆర్ పాలనలో విద్యకు నిధులు కేటాయించమంటే,మద్యానికి అధిక నిధులు కేటాయించి మద్యం అమ్మకాల్లో తెలంగాణను నెంబర్ వన్ గా నిలిపారని ఆరోపించారు. మద్యం టెండర్లలో స్వయంగా మంత్రులే బినామీ పేర్లతో టెండర్లు వేస్తున్నారని విమర్శించారు.కేసీఆర్ పాలనలో తెలంగాణలో విద్యా వ్యవస్థ పూర్తిగా నాశనమయిందని అన్నారు.ముఖ్యమంత్రి మనువడు హిమాన్షు రావుకు 40 లక్షల రూపాయల ప్యాకెట్ మనీ ఇస్తే,పేద బిడ్డలకు కనీసం 25 రూపాయల ప్యాకెట్ మనీ కూడా ఇవ్వలేని దుస్థితిలో పేదలు ఉన్నారన్నారు. పేద విద్యార్థులకు మాత్రం ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేవన్నారు.కాళేశ్వరం కాంట్రాక్టర్లకు వేలు కోట్లు ఖర్చు పెడుతున్న ప్రభుత్వం పేద విద్యార్థులు చదువే పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. అంబేద్కర్ ఓవర్సీస్ ఫెలోషిప్ ద్వారా విదేశీ విద్య అభ్యసన పేద విద్యార్థులకు ఫ్లీజ్ రియంబర్స్మెంట్ ఇవ్వడంలేదని విమర్శించారు. విద్యకు బడ్జెట్ లో ఎన్ని నిధులు కేటాయించారో కేసీఆర్ తో చర్చించుటకు తాను సిద్ధమని సవాల్ విసిరారు. ఢిల్లీ మద్యం కుంభకోణంలో అనుకూలమైన పాలసీ కోసం రూ.100 కోట్ల లంచం చెల్లించడంలో ఎమ్మెల్సీ కవిత పాత్ర ఉందన్నారు.విద్యకు మారుపేరు కావలసిన తెలంగాణ మద్యంలో నెంబర్ వన్ గా చేసిన ఘనత కేసీఆర్ దేనని విమర్శించారు. కల్వకుంట్ల కవితకు రూ.25 లక్షల వాచ్ ఎక్కడి నుంచి వచ్చిందో సమాధానం చెప్పాలన్నారు. బహుజనుడు ముఖ్యమంత్రి అయితే ప్రతి విద్యార్థికి ముఖ్యమంత్రి అయినట్టేనన్నారు. వచ్చే ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసమే కేసీఆర్ దళిత బంధు, బీసీ బంధు, మైనారిటీ బంధు,గృహలక్ష్మి అంటూ పగలు పాలు పలుకుతున్నారని ముఖ్యమంత్రి విమర్శించారు.పేద ప్రజల అభివృద్ధిపై ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే 2014 నుండి ఈ పథకాలు ఎందుకు ప్రవేశపెట్టలేదని ప్రశ్నించారు.99 శాతమున్న పేదలకు సంపద, రాజ్యాధికారం దక్కాలన్నదే బీఎస్పీ లక్ష్యమన్నారు. రాష్ట్రంలో వరుసగా పోటీ పరీక్షల షెడ్యూలు విడుదల చేయడంతో లక్షలాది మంది గ్రూప్-2 అభ్యర్థుల ఆందోళన చెందుతున్నారన్నారు. గ్రూప్-2 అభ్యర్థుల విన్నపం మేరకు మరో మూడు నెలలు గ్రూప్-2 పరీక్షను వాయిదా వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఏళ్ల తరబడి పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న అభ్యర్థులకు టీఎస్పీఎస్సీ పరీక్షలు,గురుకుల ఉద్యోగాలకు మధ్య ప్రిపరేషన్ కు మధ్య కాల వ్యవది తక్కువ ఉండడంతో లక్షలాదిమంది అభ్యర్థులు ఆందోళన చెందుతున్నరన్నారు. బీఎస్పీ అధికారంలోకి వస్తే మహాత్మ జ్యోతిరావ్ పూలే విద్యా భరోసా పథకాన్ని ప్రవేశపెట్టి ప్రతి మండలంలో అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాలలు నిర్మిస్తామన్నారు.ప్రతి జిల్లాలో బాలురు,బాలికలకు వేర్వేరుగా సైనిక పాఠశాల ఏర్పాటు చేస్తామన్నారు.పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు నాలుగో భాషగా కోడింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యను ప్రవేశపెడతామన్నారు.జాంబావ స్పార్క్ కేంద్రాలను ఏర్పాటు చేసి 12 వేల గ్రామాల్లో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు ఉచితంగా ఏసీ కోచింగ్ కేంద్రాల్లో శిక్షణ ఇస్తామన్నారు.ఉద్యోగ హక్కు చట్టం తీసుకువచ్చి,రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ప్రభుత్వ కాంట్రాక్టుల్లో యువజన సహకార సంఘాలకు 25 శాతం కాంట్రాక్టులు కేటాయించి లక్షల కోట్ల బడ్జెట్ ను యువతుల చేతిలో పెడతామన్నారు.యువతను కాంట్రాక్టర్లుగా మార్చే ఏకైక పార్టీ బీఎస్పీనేనన్నారు.ఇప్పుడున్న ప్రభుత్వం కేవలం ఆధిపత్య వర్గాలకు మాత్రమే కాంట్రాక్టులు కేటాయిస్తుందని విమర్శించారు. మాన్యశ్రీ కాన్షిరాం స్ఫూర్తితో యువతను నాయకులుగా తీర్చిదిద్ది వారికి స్థానిక సంస్థల్లో యువతకు 30% రాజకీయ రిజర్వేషన్లు కల్పించి,ప్రభుత్వ మంత్రిత్వ శాఖల్లో షాడో మంత్రులుగా నియమిస్తామన్నారు. యువతను మంత్రివర్గంలో తర్ఫీదునిస్తామన్నారు. ప్రజా గాయకుడు గద్దర్ స్మారకంగా గద్దర్ ఫ్రీడమ్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామన్నారు.జానపద కళలు, గ్రామీణ సంస్కృతిని ప్రోత్సహిస్తామన్నారు.శ్రీకాంతాచారి ఉద్యోగహామీ ద్వారా ప్రతి ఏడాది టీఎస్పీఎస్సీ జాబ్ క్యాలెండర్ విడుదల చేసి,పేపర్ లీకేజీ లేకుండా నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు.పూర్ణ-ఆనంద్ క్రీడా స్ఫూర్తితో ప్రతి జిల్లాలో అంతర్జాతీయ క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేస్తామన్నారు.ప్రవీణ్ కుమార్ ముఖ్యమంత్రి అయితే ప్రతి విద్యార్థి అయినట్లేనని ప్రకటించారు.జనాభాలో 99 శాతం ఉన్న పేద వర్గాలకురాజ్యాధికారం దక్కాలన్నదే బిఎస్పీ లక్ష్యమన్నారు. అందరికీ విద్య రాజకీయంతో ముడిపడి ఉంది: ఎం.వి.ఎఫ్ జాతీయ కన్వీనర్ ఆర్.వెంకట్ రెడ్డి దేశంలో అందరికీ విద్య అనేది దురదృష్టవశాత్తు రాజకీయ సమస్యగా మారిందని ఎం.వి.ఎఫ్ జాతీయ కన్వీనర్ ఆర్.వెంకట్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. పేదల విద్యపై ఆధిపత్య పాలకులకు చిత్తశుద్ధి లేదన్నారు. విద్యార్థి,యువత కోసం బడ్జెట్ లో 60 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామని బీఎస్పీ హామీ ఇవ్వడం హర్షించదగ్గదన్నారు. మంత్రులను నియంత్రించే విద్యార్థులను షాడో మంత్రులుగా నియనమిస్తామన్నారు. విద్యా సంక్షోబానికి పాలకులే కారణమన్నారు.నార్కట్ పల్లి-అద్దంకి బైపాస్ నుండి లక్ష్మీ గార్డెన్ వరకూ విద్యార్థులు ఘన స్వాగతం పలికారు.సభకు స్వేరోస్ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అనుముల సురేష్ అధ్యక్షత వహించగా, సభలో రాష్ట్ర అధ్యక్షులు మొగిలిపాక నవీన్ కుమార్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్ ముదిగొండ,రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు రాజ్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయిబాబా, మహిళా విభాగం రాష్ట్ర ఇంచార్జ్ మాధవి,రాష్ట్ర సహాయ కార్యదర్శి అందే అజయ్ జిల్లా అధ్యక్షులు ఆకులపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు బాంధవుడు మన ప్రధానమంత్రి నరేంద్ర మోధీ : గోలి మధుసూదన్ రెడ్డి



**చింతపల్లి ఆగస్టు 10 (మనం న్యూస్):** దేశ ప్రజల కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలు రైతులు లబ్ధి పొందుతున్నారా లేదా అనే విషయాలను తెలుసుకోవడం కోసం లికిసాన్ మోర్చా జాతీయ నాయకులు కేరళ ఇంఛార్జి గోలి మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం దేవరకొండ నియోజకవర్గం లో పర్యటించారు . భాజపా మండల పార్టీ అధ్యక్షులు లిశివర్ల రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో చింతపల్లి మండలంలోని పలు గ్రామాల రైతులను కలిశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ..... భారతదేశంలో స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ఎప్పుడు లేని విధంగా రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలను రూపొందిస్తూ రైతు బాంధవుడు నరేంద్ర మోడీ పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు. రైతుల సంక్షేమానికి సబ్సిడీ అందించి అదేవిధంగా సామన్ నిధి ద్వారా సంవత్సరానికి మూడు విడుతల వారిగా 6000 రూ. రైతులకు సహాయం అందిస్తున్న అందుకు రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని వారన్నారు అదేవిధంగా రైతుల బాగు కోసం నరేంద్ర మోడీ గారు పంట పసల్ బీమా యోజనను రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి పూర్తిస్థాయిగా ఫసల్ బీమా ను ఇంప్లిమెంట్ చేయించాలని అదేవిధంగా భూసార పరీక్షలు నిర్వహించి సాహిల్ కార్డ్స్ జారీ చేసి రైతులని ఆదుకునే విధంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి ఒత్తిడి తేవాలని రైతులు కోరుతున్నట్టు వారు వివరించారు .ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చినమోని రాములు మండల ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్ యాదవ్ గారు గిరిజన మోర్చా మండల అధ్యక్షులు మంగులాల్ నాయక్ గారు కిసాన్ మోర్చా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**భువనగిరి, ఆగస్టు 10 (మనం న్యూస్):** భువనగిరి అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం భువనగిరి పట్టణంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. భువనగిరి లోని సాయిబాబా గుడి లో పూజా కార్యక్రమం అనంతరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రెడ్ మరియు పండ్ల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. అనంతరం బాబు జగ్జీవన్ రావు చౌరస్తాలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా 100 మంది రక్తదానం చేయడం జరిగింది. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పట్టణ పార్టీ మరియు మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య నాయకులు మాట్లాడుతూ మన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మున్సిపాలిటీ అభివృద్ధికి, చెరువు కట్ట సుందరీకరణకు మరియు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కు రోడ్డు వెడల్పుకు మరియు అన్ని వార్డుల డెవలప్మెంట్ కు కోట్ల రూపాయలను ఇచ్చిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ కేసీఆర్ మరియు కేటీఆర్ నాయకత్వంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిచి భువనగిరి నియోజకవర్గం ఇంకా ముందు వరసలో నిలిచేలా చేయాలని నాయకులు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ కొలుపుల అమరేందర్, మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఓం ప్రకాష్, మున్సిపల్ కౌన్సిలర్లు ఖాజా అజీముద్దీన్, జిట్ట వేణుగోపాల్ రెడ్డి, వెంకట్ నాయక్, దొడ్డికాడి భగత్, నాయకులు ఇట్టబోయిన గోపాల్, అతికం లక్ష్మీనారాయణ గౌడ్, గాదె శ్రీనివాస్ సురపల్లి రమేష్, కుశంగల రాజు, గంటపాక జంగయ్య, తుమ్మల పాండు, నాయిని పూర్ణ, అంకర్ల మురళి, మహిళా నాయకులు సిద్దుల పద్మ, రత్నపురం పద్మ, పావని, వనజ, మరియు నాయకులు వెల్దుర్తి రఘునందన్, తాడూరు బిక్షపతి, కాలేరు లక్ష్మణ్, ఇస్మాయిల్, సుభాష్, నాగు, నితీష్, సూరజ్, ఇండ్ల శ్రీను తదితరులు పాల్గొనడం జరిగింది.

# రెండో విడత గొర్రెల పంపిణీ యూనిట్లను అందించిన ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్



**మునుగోడు ఆగష్టు 10(మనం న్యూస్) :** మండల పరిధిలోని కొరటికల్ గ్రామంలోని లబ్ధిదారులకు మంజూరైన 18 గొర్రెల యూనిట్లను గురువారం రోజున ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులైన వారికి ఎంపీపీ కర్నాటి స్వామి చేతుల మీదుగా అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీ ఆర్ఎస్ ప్రభుత్వం గొల్ల కురుమలకు ఎంతగానో కృషి చేసింది అన్నారు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని గొల్ల కురుమలు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గొల్ల కురుమలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# దళితులపై దాడులను అరికట్టాలి

**– పోతే పాక సాంబయ్య
బిజెపిఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి**

**నల్గొండ, ఆగష్టు 10( మనం న్యూస్ ) :** ఈరోజు ఎస్సీ మోర్చా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు విజయ్ కుటుంబానికి న్యాయం చేయాలని స్థానిక సుభాష్ చంద్రబోస్ విగ్రహం రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పోతేపాక సాంబయ్య మాట్లాడుతూ ఫ్రెండ్లి పాలనలో దళిత అడబిడ్డల మానాలకు,దళిత బిడ్డల ప్రాణాలకు ఆత్మగౌరవానికి గ్యారంటీ లేదు. హైద్రాబాద్ మలక్ పేట కి చెందిన సోలంకి విజయ్ అనే దళిత యువకుడు గత పది రోజుల కిందట మలక్ పెట్ పోలీస్ స్టేషన్ ముందు పెట్రోలు పోసుకుని ఒంటికి నిప్పంటిచ్చుకొని ఆత్మహత్యకు పాల్పడగా మొన్న రాత్రి ఉస్మానియా హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర అధ్యక్షులు కొప్పుబాష గారు హుటాహుటిన హాస్పిటల్ కి వెళ్లి మృతుడు విజయ్ గారి కుటుంబ సభ్యుల ఓదార్చి అక్కడే న్యాయం కోసం ధర్నాకి దిగాడు.. ఈ క్రమంలో పోలీసులు అత్యుత్సాహం చూపించి బాషా తో పాటు పలువురు నేతలను అరెస్ట్ చేసి నారాయనగూడ పోలీసు స్టేషన్ కి తరలించారు. ఈ అరెస్టుకు నిరసనగా ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మలు దగ్ధం చేయడం జరిగినది తెలంగాణ రాష్ట్రంలో దళిత అడబిడ్డల మానాలకు, ద ళి త ు ల ప్రాణాలకు,ఆత్మగౌరవముకు గ్యారంటీ లేదన్నారు. పార్టీ కి చెందిన ఫారూఖ్ మరియు అతడి అనుచరులు మృతుడు సోలంకి విజయ్ భార్య ను కొంతకాలంగా వేధిస్తున్నారని విజయ్ తన భార్యతో కల్సి మలక్ పేట పోలీస్ స్టేషన్ లో ఈ విషయమై పిర్యాదు చేస్తే పోలీసులు ఈ కేస్ విషయంలో %వీ×వీ% గుండాల ఒత్తిడితో నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగా విజయ్ ఆత్మహత్యకు పాల్పడ్డాడన్నారు. ఫ్రెండ్లీ పాలన ప్రధాన లక్ష్యం దళిత సమాజం పై దాడులు చేయటమేనని,దళిత అడబిడ్డలను వేదించటమేనని అన్నారు. మృతుడు విజయ్ కుటుంబానికి డబల్ బెడ్రూం ఇల్లు, 50 లక్షల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు వేధింపులకు గురైన అతడి భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. విజయ్ భార్యను వేధించిన అలాగే విజయ్ మృతికి కారకులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. విజయ్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు బీజేపీ ఎస్సీ మోర్చా అండగా ఉంటుందని అన్నారు



**ఈ దిష్టిబొమ్మ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు**

బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దాసోజు యాదగిరి చారి గారు, కోశాధికారి కంచర్ల విద్యాసాగర్ గారు ,ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బాకి నరసింహ గారు, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి దేవేందర్ గారు ,యువ మోర్చా రాష్ట్ర కన్వీనర్ నరేందర్ రెడ్డి గారు ,జిల్లా అధికార ప్రతినిధి కొత్తపల్లి ప్రమోద్ కుమార్ గారు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రుక్మగౌడ్ గారు ,ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు గాలి శ్రీనివాస్ గారు ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు ఏరుకొండ హరి గారు,ప్రధాన కార్యదర్శి బాష్పాక కిరణ్ కుమార్ గారు, ఎస్సీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ నగరికంటి మహేష్ గారు , బుచ్చి రాములు. మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## బోనమేత్తిన నకిరేకల్ ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్ రావు



**నకిరేకల్,ఆగస్టు 10,(మనం న్యూస్):** నకిరేకల్ మండలంలోని నోముల గ్రామంలో నిర్వహిస్తున్న ముత్యాలమ్మ బోనాల సందర్భంగా బోనల వేడుకల్లో పాల్గోని, గ్రామ ఆడపడుచులతో కలిసి బోనమెత్తుకుని,గ్రామ ప్రజలందరికి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిజేసిన ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవి. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ...బోనాల పండుగ తెలంగాణ ఆడపడుచుల సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అని,గ్రామ ప్రజలందరు సంతోషంగా వేడుకలు జరుపుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రామ ఎంపిటిసి సభ్యురాలు సామ మల్లమ్మ, సామ రవీందర్ రెడ్డి గారు,సంతోష్ రెడ్డి,రమేష్,నాగరాజు,రఘు,శ్రీదర్,గోపి,వినయ్,లింగారెడ్డి, జాన్ రెడ్డి, మహేష్ రెడ్డి,చంద్రా రెడ్డి, నారాయణ, గ్రామ పెద్దలు మరియు సైన్యం యువత పాల్గొన్నారు.

## మండల విద్యాధికారిని విధుల నుండి తొలగించాలి



**మోత్కూర్,ఆగస్టు 10,(మనం న్యూస్):** మోత్కూర్ మండల విద్యాధికారిని తక్షణమే బాధ్యతల నుండి తొలగించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి మనోహర్ రెడ్డికి టీఎస్ యుటిఎఫ్ మండల శాఖపక్షాన గురువారం మండల పరిషత్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు ఏ వెంకటాచారి మాట్లాడుతూ మండల విద్యాధికారి ప్రభుత్వ ఉత్తర్వులు లేకున్నా అక్రమంగా విద్యాధికారిగా విధులు నిర్వహిస్తూ అక్రమ డిప్యూటేషన్లు పైరవీలు చేస్తూ నిజాయితీగా పని చేసే ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తక్షణమే అతన్ని విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు బందారపు దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శి అన్నారపు సత్తయ్య ,జిల్లా కమిటీ సభ్యులు కె. మమత టి. ఉప్పలయ్య పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు.



**బీబీనగర్:
ఆగష్టు10, (మనం న్యూస్) :** భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యుడు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, జడ్పీటీసీ గోలి ప్రణీతాపింగల్ రెడ్డి, వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గోరుకంటి బాలచందర్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మంచాల రవికుమార్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, కోఆప్షన్ సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వలిగొండలో ఘనంగా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**వలిగొండ, ఆగస్టు 10(మనం న్యూస్):** భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం వలిగొండ మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంకా మునుముందు ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి ఉన్నత పదవులను అధిరోహించాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నూతి రమేష్ రాజు, బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు మొగుళ్ల శ్రీనివాస్, గౌడ్ ఎంపిటిసి పలుసం రమేష్, మండల ప్రధాన కార్యదర్శి మామిళ్ళ రత్నయ్య, ఐటి పాముల రవీంద్ర, వలిగొండ పట్టణ అధ్యక్షుడు ఎమ్మే లింగస్వామి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కునపురి కవిత, మహిళా మండల అధ్యక్షురాలు మద్దెల మంజుల, స్థానిక సర్పంచ్ బోళ్ల లలిత, ఆయా గ్రామాల సర్పంచ్లు సోలిపురం సాగర్ రెడ్డి, నాయకులు దేగల పాండు యాదవ్, పోలేపాక బిక్షపతి, ఎమ్మె లక్ష్మయ్య, బత్తిని లింగయ్య, బత్తిని సత్యనారాయణ, మారగోని నరసింహ, కుందారపు కొమురయ్య, పల్లెర్ల రాజు, గూడూరు శివశాంత్ రెడ్డి, మైసొల్ల స్వామి, ముద్దసాని కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే రక్తహీనత నివారించవచ్చు



**వేములపల్లి ఆగష్టు 10( మనం న్యూస్ ):** గర్భిణీలు సంపూర్ణ పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా రక్తహీనతను అధిగమించి పండంటి బిడ్డకు జన్మనందించవచ్చని వైద్యాధికారి సుచరిత అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహించిఆరోగ్య లక్ష్మి పథకంలో భాగంగా ఒక పూట పౌష్టికాహారాన్ని అందించి మాట్లాడారు. గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా సుఖ ప్రసవం కావడంతోపాటు తల్లి బిడ్డ క్షేమంగా ఉండేందుకు అవకాశం ఉందన్నారు. అదేవిధంగా గర్భిణీలు హెల్త్ చెకప్ లు చేయించుకొని వైద్యుల సలహాలు పాటించాలని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో సిహెచ్ఓ శ్రీనివాస స్వామి, సూపర్వైజర్లు అబ్దుల్లా,శాంత కుమారి, స్టాఫ్ నర్స్ శౌరీలు, సూపర్వైజర్లు సునీత, రజని, అంగన్వాడీ టీచర్లు రుద్రమదేవి,సుభద్ర, ఆశాలు తదితరులు పాల్గొన్నారు

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని కలిసిన చిట్యాల మండల బిఎస్పి నాయకులు



**చిట్యాల, ఆగస్ట్ 10(మనం న్యూస్ ):** నల్లగొండ జిల్లాలో విద్యార్థి గర్జనలో సభలో కార్యక్రమానికి వెళ్తుండగా మార్గ మధ్యలో వివేరా హోటల్ లో బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని కలవడం జరిగింది. రామన్నపేట, చిట్యాల అధ్యక్షులతో పార్టీ అంశాలపై చర్చించారు. ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నర నిర్మల మేడం గారు పూదరి సైదన్న గారు నల్లగొండ జిల్లా ఇన్చార్జ్ ఆదిమల్ల గోవర్ధన్, నకిరేకల్ నియోజకవర్గం ఇంచార్జ్ మేడి ప్రియదర్శిని , అధ్యక్షులు, రమేష్ పావురాల నరసింహ యాదవ్, రామన్నపేట మండల అధ్యక్షుడు మేడి సంతోష్ కుమార్ చిట్యాల అధ్యక్షులు గ్యార శేఖర్ ముఖ్య నాయకులు కార్యకర్తలు కలవడం జరిగింది.

## డిజిటల్ టెక్నాలజీతో ఖాతదారులకు మెరుగైన సేవలుః మీలా మహదేవ్




**సూర్యాపేట టౌన్ ఆగస్టు 10 మనం న్యూస్ః** డిజిటల్ టెక్నాలజీతో ఖాత దారులకు మరిన్ని మెరుగైన సేవలు అందిస్తున్నట్లు సుధా కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్ అన్నారు. గురువారం పట్టణంలోని త్రివేణి ఫంక్షన్ హాలులో బ్యాంక్ 24వ వార్షిక మహసభను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... బ్యాంక్‌లో వినియోగదారులకు మెరుగైన సేవలను అందిస్తు దినదినాభివృద్ధి చెందుతున్నట్లు పేర్కొన్నారు. వార్షిక నివేధికలో బ్యాంక్ పని విధానాన్ని సమీక్షించి వాటదారులకు 15 శాతం డివిడెండ్ ఫండ్‌ను ప్రకటించారు. బ్యాంక్ వ్యవస్థాపక మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ వివిధ తీర్మానాలను సభలో ప్రవేశపెట్టి హర్షామోదాలు తెలియజేశారు. బ్యాంక్ లాభం గత ఏడాదితో పోలిస్తే 30 శాతం పెరిగిందని, బ్యాంక్‌నిరవర్థక ఆస్తులు జీరోగా ఉండటం బ్యాంక్ మెరుగైన పనీతీరుకు నిదర్శనమని సూచించారు. ఈ వార్షిక సర్వసభ్యసమావేశానికి వేదికపై బ్యాంక్ వైస్ చైర్ పర్సన్ పొనుగోటి నిర్మల మాట్లాడుతూ... మహిళలు కూడా బ్యాంకింగ్ కార్యకలాపాలలో చురుగ్గాపాల్గోని, రోజువారి చిల్లర ఖర్చులకు ఫోన్ ద్వారా చెల్లించే సౌకర్యాన్ని పొందవచ్చునని పేర్కొన్నారు. అనంతర ం డైరెక్టర్ ఏపూరి శ్రవన్‌కూమార్ మాట్లాడుతూ.... ఆస్తి పత్రాలు, లింక్ డాక్యూమెంట్లతో పాటు ఇంటి పన్ను రసీదు ఇతరత్ర ప్రతి సంవత్సరం విధిగా చెల్లించి అన్ని పత్రాలను భద్రపరిచినట్లైతే భవిష్యత్‌లో అవన్ని ఉపయోగ పడుతాయని సభలో తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ డైరెక్టర్ అనంతుల ప్రభాకర్, శంకర్‌లాల్, సందీప్, చంద్రశేఖర్, సుజాత, వాట దారుడు పెద్దిరెడ్డి రాజా, అప్పం శ్రీనివాస్, శ్రీనివాస్‌నాయుడు, కృపాకర్, ఆశోక్‌కూమార్, అంజయ్య, రాధకృష్ణ, మోహన్, శ్యామ్, అంజన ప్రసాద్, గుండా రమేష్, తదితరులు పాల్గోన్నారు.

## ఆరిబండి లక్ష్మీనారాయణ జీవితం ఆదర్శం



**హుజూర్‌నగర్,ఆగస్టు10,మనంన్యూస్ః** నేటి యువతకు ఆరిబండి లక్ష్మీనారాయణ జీవితం ఆదర్శమని సీపీఎం జిల్లా కార్యవర్గసభ్యులు, పట్టణ కార్యదర్శి నాగారపు పాండు అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధులు మాజీ ఎమ్మెల్యే ఆరిబండి లక్ష్మీనారాయణ 25వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిరాంబరుడు నిస్వార్థపరుడు స్నేహశీలి రైతాంగ సాయుధ పోరాట యోదుడు ఆరిబండి జీవితం యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మిర్యాలగూడ ఎమ్మెల్యేగా 2సార్లు సీపీఎం పార్టీ తురుపున గెలిచిరన్నారు. ప్రజల మధ్య ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేశారన్నారు. అరిబండి ఆశయ సాధన కొరకు ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని, ఆయన చేసిన సేవలను ముందుకు తీసుకవెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్‌రెడ్డి, దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి పోషనబోయిన హుస్సేన్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, పట్టణ కార్యవర్గసభ్యులు జక్కుల వెంకటేశ్వర్లు, రేపాలకు మురళి, చిన్నం వీరమల్లు, సీనియర్ నాయకులు పాశం వెంకట నారాయణ, వెంకన్న, వీరబాబు, నర్సయ్య, పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన హోం గార్డు



**సూర్యాపేట**
**ఆగస్టు 10 మనం ప్రతినిధిః**

జిల్లాలో సుదీర్ఘ కాలం హోంగార్డుగా విధులు నిర్వహించిన సయ్యదొద్దిన్ గురువారం ఉద్యోగ విరమణ పొందటంతో, జిల్లా అధనపు ఎస్పీ నాగేశ్వర్రావు హోంగార్డును జిల్లా పోలీస్ కార్యలయంలో సన్మానించి మాట్లాడారు. పోలీస్ శాఖలో పని చేయడం ఎంతో గర్వకారణమని, ప్రజలకు మరింత చేరువై వారి సమస్యలను పరిష్కరించడంలో ఎప్పుడు శాఖ ముందుంటుందని, పదవి విరమణ అనేది ప్రతి ఒక్కరికి ఉంటుందని, తర్వాతి రోజుల్లో కుటుంబంతో సంతోషంగా గడపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది నారాయణరాజు, శ్రీనివాస్, హోంగార్డులు లింగానాయక్, శ్రీనివాస్, జానీ పాష, శ్రీకాంత్ తదితరులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వంట గ్యాస్ రూ. 500లకేః పటేల్



**సూర్యాపేట టౌన్ ,ఆగస్టు 10 మన ం న్యూస్ః** కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రాగానే మహిళలకు రూ. 500లకే వంటగ్యాస్ అందుబాటులోకి తెస్తుందని, దీంతో సామాన్య పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఉపయోగ పడుతుందని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి తెలిపారు. గురువారం కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు గడపగడపకు చేరేవిధంగా జిల్లా కేంద్రంలోని 30వ వార్డులో చేపట్టిన పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... సిఎం కేసిఆర్ రాష్ట్ర ప్రయోజనాలను గాలికి వదిలి పక్కరాష్ట్రాలలోని ప్రజల బాగోగులు చూసే పనిలో నిమగ్నమయ్యారని పేర్కొన్నారు. ఇక్కడి ప్రజలు పడుతున్న ఇబ్బందులను పట్టించుకోకుండా పక్కరాష్ట్రాలకు వలస పోతున్నాడని, దీంతో సిఎం కేసిఆర్‌కు తెలంగాణ ప్రజానీకంపై ఏమాత్రం ప్రేమలేదని తెటతెల్లం అవుందని విమర్శించారు. మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి మిషన్ భగీరథ నీళ్ల ప్రతి ఇంటికి వస్తున్నాయని గొప్పలు చెబుతున్నారని, క్షేత్రస్థాయిలో మాత్రం అర్థరాత్రి ఇంట్లోకి మున్సిపల్ నీళ్ల వస్తున్నాయని, నీటిని పట్టుకోవడంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ప్రెస్‌మిట్లు పెట్టి కాంగ్రెస్ పై విమర్శలు చేస్తున్నారని, విమర్శలు చేసే పనిని మానుకోవాలని, నియోజకవర్గం అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు. వచ్చే ఎన్నికల్లో తనకు ఓటమి తప్పదని తెలిసి ఇతర పార్టీలోని నాయకులను, కార్యకర్తలను బిఆర్ఎస్‌లోకి రావాలని మభ్యపెడుతున్నారని విమర్శించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు పుప్పాల వేణు, ఆనంద్, నామ వేణులను పార్టీ కండువ కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొంతిరెడ్డి సైదిరెడ్డి, పాలకుర్తి వెంకట్, నామ ప్రవీణ్, శనగాని రాంబాబు, ఫరూక్, స్వామి నాయుడు పాల్గోన్నారు.

## నూతన గ్రంథాలయ భవనానికి నిర్మాణానికి రూ. 20 లక్షలుః నిమ్మల



**సూర్యాపేట టౌన్ ఆగస్టు 10 మనం న్యూస్ః** జిల్లా పరిధిలోని చిలుకూర్ శాఖ గ్రంథాలయ నూతన నిర్మాణానికి రూ. 20 లక్షలను మంజురు చేసినట్లు జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. జిల్లాలోని పలు గ్రంథాలయాలలో సిబ్బంది, సెక్యూరిటీ గార్డుల కొరత ఉన్నందున ఔట్‌సోర్సింగ్ పద్దతిలో ఖాళీలను భర్తీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. పోటీ పరీక్షలకు సిద్దమవుతున్న అభ్యర్థులు, విద్యార్థుల కోసం రూ. 10 లక్షలతో పుస్తకాలను కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కెవి సీతారామశాస్త్రి, జిల్లా పంచాయితీ అధికారి యాదయ్య, జిల్లా విద్యాశాఖాధికారి ఆశోక్, మెంబర్లు రవీందర్‌రావు, శ్రవణ్, రంగారావు తదితరులు పాల్గోన్నారు.

## బివిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగుల పంపిణి



**నడిగుడెం ఆగస్టు 10 మనం న్యూస్ః** బివిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం మండల పరిధిలోని వల్లభపురం, సిరిపురం, కాగితరావ ుచంద్రపురం గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 9, 10వ తరగతి విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ బుర్ర సుధారాణి మాట్లాడుతూ..... తాత బుర్ర వెంకట్‌రెడ్డి అనేక సేవ కార్యక్రమాలు చేశారని ఆయన స్పూర్తితో ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసి పలు సేవా కార్యక్రమాలను చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ప్రమోద్‌రెడ్డి, పుట్ట రమేష్, సర్పంచ్ వెంకట్‌రెడ్డి, కాసాని వెంకటేశ్వర్లు, చలపతి, ఆంజనేయులు, వెంకన్న, వీరయ్య, నాగరాజు, ఇమామ్ తదితరులు పాల్గోన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ సౌడమ్మకుటుంబానికి అండగా ఉంటుంది



**పెన్ పహాడ్ ఆగస్టు 10 మనం న్యూస్ః** మండల పరిధిలోని మాచారం గ్రామానికి చెందిన బొల్క సౌడమ్మ గురువారం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా, ఆమె పార్థివ దేహాన్ని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతురాలి కుటుంబానికి మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. నివాళులు అర్పించినవారిలో సర్పంచ్ బొల్క సైదమ్మ, చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, అంజయ్యయాదవ్, లింగయ్య, కిరణ్, రాములు, సోమయ్య, దేవాయ్య, సౌడమ్మ, సైదులు, రమేష్, నాగరాజు, మల్లేష్, రవియాదవ్, పాల్గోన్నారు.

## 20వ తేదీ వరకు అడ్మీషన్లు

**సూర్యాపేట టౌన్ ఆగస్టు 10 మనం న్యూస్ః** నేటి నుండి 20 తేదీ వరకు తెలంగాణ గిరిజన గురుకుల సంక్షేమ మహిళా డీగ్రీ కళాశాల(పాత ఆర్‌కెఎల్‌కె కళాశాల)లో స్పాట్ అడ్మీషన్లు స్వీకరించబడుతుందని కళాశాల ప్రిన్సిపాల్ సునీల గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అడ్మీషన్ చేసే సమయంలో విద్యార్థులు ఇంటర్‌లో 40 శాతం మార్కులను కలిగి ఉండాలని, విద్యార్హతలు గల సర్టిఫికెట్లను వెంట తీసుకురావాలని తెలిపారు. ఎస్టీ విద్యార్థినిలకు మొదటి ప్రియార్టీ ఉంటుందని, ఎస్సీ, బిసి, ఇతరులకు సైతం అడ్మీషన్లు ఇవ్వబడునని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 8919819275, 7901097709 చరవాణి సంఖ్యలను సంప్రదించాలన్నారు.

## ముత్యాలమ్మకు బోనం ఎత్తిన ఆడపడుచులు



**నాగారం, ఆగస్టు10(మనం న్యూస్)ః** వైభవంగా ఊరు ముత్యాలమ్మకు ఆడపడుచులు గ్రామ దేవత అయిన ముత్యాలమ్మ బోనాల పండుగను నాగారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని డి. కొత్తపల్లి, నాగారంబంగ్లా, పస్తాల, నర్సింహులగూడెం, పసునూరు గ్రామాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో బాగంగా ప్రజలు ట్రాక్టర్లు, ఎద్దుల బండ్లను రంగు రంగు కాగితాలతో అలంకరించుకొని అమ్మవారి చుట్టూ మూడు ప్రదక్షినలు చేసుకొని మొక్కలు చెల్లించారు. పాడిపంటలు సమృద్ధిగా పండి సఖసంతోషాలతో జీవించేలాచూడాలని వేడుకొని బోనాలు సమర్పించారు.

## అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా

**హుజూర్‌నగర్,ఆగస్టు10,మనంన్యూస్‌:** దేశవ్యాప్తంగా అఖిలభారత ఐక్య కార్మిక సంఘాల పిలుపు మేరకు గురువారం ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్, ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గుర్వయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీనులు మాట్లాడుతూ.... కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం భారతదేశంలో అధికారం బలంతో ప్రజా కార్మిక వ్యతిరేఖ విధానాల వ్యతిరేఖ చట్టాలను అమలు చేస్తూ రాష్ట్రాల అధికారాలను దుర్వినియోగం చేస్తుందన్నారు. నిరంకుశ మోడీ ప్రభుత్వం కార్మికుల చట్టాలను కాలరాస్తూ నాలుగు లేబర్ కోళ్ల పేరుతో కార్మికుల చట్టాలన్నింటిని విస్మరించి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలు చేస్తున్నారన్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా అన్ని రకాల నిత్యావసర వస్తువుల ధరలు తక్కువ ధరకు అందించాలని కోరారు. నాలుగు కోడలు రద్దు చేసేంతవరకు కార్మికులు ఐక్యపోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారం పంపిణీ

**హుజూర్‌నగర్,ఆగస్టు10,మనంన్యూస్‌:** ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గురువారం విద్యార్థులకు పోషక విలువలు ఉన్న రాగిజావను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, మండల విద్యాధికారి సైదానాయక్‌లు హజరై కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ.... విద్యార్థులలో పౌష్టికాహర లోపం నివారించేందుకే రాగిజావ పంపిణీ జరుగుతుందని, ఈ రాగిజావలో కాల్షియం, ఐరన్ సమృద్ధిగా ఉంటుందన్నారు. ఇది ఎదిగే పిల్లలకు ఎముకలకు ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లెల ఉదయశ్రీ, ఉపాధ్యాయులు శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, ఉపేందర్, దీనారాణి, వసంతరావుర, శేషగిరి, రవీందర్‌రెడ్డి, జానీబేగం, సిఆర్పి సైదులు, శేఖర్, మున్నిలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

**జాజిరెడ్డిగూడెం, ఆగస్టు10(మనం న్యూస్):** కేంద్ర, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నాగరిగారి ప్రీతం అన్నారు. జాజిరెడ్డిగూడెం మండలం రామన్నగూడెంలో తండాలో అంతర్జాతీయ గిరిజన దినోత్సవం సందర్భంగా పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆనంతరం గిరిజనులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో బ్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు రమావత్ రమేష్, అక్కనపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బోనాల పండుగ వేడుకలు



**జాజిరెడ్డిగూడెం, ఆగస్టు10(మనం న్యూస్):** జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంతో పాటు కుంచమర్తి, వేల్పుచర్ల, తిమ్మాపురం, అర్వపల్లితో పాటు మరి కొన్న గ్రామాల్లో బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి మొక్కలు తీర్చుకున్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మినర్సయ్యయాదవ్, వైస్ ఎంపీపీ మారిపెద్ది భవానిశ్రీనివాస్‌గౌడ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలులు, మహిళలు పాల్గొన్నారు.

## కొత్త రేషన్‌కార్డులను పంపిణీ చేయాలి



**హుజూర్‌నగర్,ఆగస్టు10, మనంన్యూస్‌:** గత 9సంవత్సరాలుగా కొత్తగా రేషన్‌కార్డులు మంజూరు చేయకపోవడం వలన నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే ప్రభుత్వం ఆన్లైన్ చేసుకున్న వారికి కార్డులు మంజూరు చేసి కొత్తగా దరఖాస్తు చేసుకోవడానికి సైట్ ఓపెన్ చేయాలని కోరుతూ డిఎస్ఆర్ ట్రస్ట్ అధ్యక్షులు దగ్గుపాటి బాబురావు ఆద్వర్యంలో గురువారం తహశీల్దార్ నాగార్జున్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఇప్పటికే ఆన్లైన్ చేసుకున్న వారు కార్డులు రాకపోవడం వలన ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే ప్రభుత్వం రేషన్‌కార్డులను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాశం నర్సింహరావు, తిరుపతి, బాలు, చంటి, ప్రసాద్, అశోక్, రాజేష్, ప్రేమచంద్‌లు పాల్గొన్నారు.

## బోధ వ్యాధి నిర్మలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



**నడిగూడెం, ఆగస్టు10(మనం న్యూస్):** ప్రాధమిక ఆరోగ్య కేంద్రం త్రిపురవరం పరిధిలో భోద వ్యాధి నిర్మూలన కొరకు మాత్రల పంపిణి కార్యక్రమాన్ని మండల వ్యాప్తంగా ప్రారంభించినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, త్రిపురవరం వైద్యాధికారి డాక్టర్ లక్ష్మిప్రసన్న తెలియజేశారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నడిగూడెంలో బోధ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రెండు నుంచి ఐదేళ్లలోపు చిన్నారులకు అల్బెండజోల్ మాత్ర ఒకటి డీఈసీ మాత్ర ఒకటి 6నుంచి 14 సంవత్సరాల లోపు వారికి ఆల్బెండజోల్ ఒకటి, డీఈసి రెండు 15నుంచి ఆపైన వారికి ఆల్బెండజోల 1, డిఇసి మూడు మాత్రలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ హరినాథ్, కళావతి విజయకుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఆరోగ్య కార్యకర్లు రాధా, మహేశ్వరి, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ చిత్రపటానికి రేషన్ డీలర్ల క్షిరాభిషేకం



**పెన్‌పహాడ్, ఆగస్టు10(మనం న్యూస్):** ప్రతి నెల మొదటి వారంలో రాష్ట్ర ప్రజలకు సరుకులు ఇస్తూ ప్రతి ఒక్కరి కడుపు నింపుతున్న వ్యక్తి సీఎం కేసీఆర్‌ని మండల రేషన్ డీలర్లు అన్నారు. రేషన్ డీలర్లకు రూ. 70నుంచి 140కి కమిషన్ పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం మండల రేషన్ డీలర్లు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షులు బెల్లంకొండ లక్ష్మగోవర్ధన్ మాట్లాడుతూ రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, సాయ సహకారలతో కమిషన్ పెరిగిందన్నారు. సీఎం కేసీఆర్ రేషన్ డీలర్ల మొత్తం రుణపడి ఉంటామన్నారు. ఈకార్యక్రమంలో రేషన్ డీలర్లు జేరిపోతుల శ్రీను, సుగుణ, వెంకన్న, రైతు రాము, రాజు, అనురాధ, స్రవంతి, రాంబ్రహ్మం, వెంకన్న, అలివేలు, రమ్య, విజయలక్ష్మి పాల్గొన్నారు.

## ఓజో ఫౌండేషన్ ఆద్వర్యంలో సతీష్ కుటుంబానికి రూ. 10వేలు ఆర్థికసాయం



**హుజూర్‌నగర్,ఆగస్టు10, మనంన్యూస్‌:** పట్టణంలోని 14వ వార్డు అంబేద్కర్ కాలనీకి చెందిన సురభి సతీష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆ కుటుంబానికి ఓజో ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 10వేల రూపాయల ఆర్థిక సాయాన్ని గురువారం ఫౌండేషన్ నియోజకవర్గ ఇంచార్జ్ కుక్కల వెంకన్న చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఓజో ఫౌండేషన్ సభ్యులు ఆవులపాటి శ్రీను, నెమ్మోజు సాయిరాం ద్వారా సతీష్ కుటుంబాన్ని ఆదుకోవాలని ఓజో ఫౌండేషన్ వ్యవస్థాపకులు పిల్లుట్ల రఘును కోరగా తక్షణమే స్పందించి ఇంచార్జ్ కుక్కల వెంకన్న ద్వారా ఆ కుటుంబానికి రూ. 10వేల రూపాయల అందజేశామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఓజో ఫౌండేషన్ ద్వారా ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు వినయ్, తిరపయ్య, సైదులు, హనుమంతు, సత్యావతి, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలు పంపిణీ



**నేరేడుచర్ల,ఆగస్టు10, మనంన్యూస్‌:** విద్యతో జీవతంలో విజయం సాధించవచ్చు అని క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ సుంకర క్రాంతికుమార్ అన్నారు. గురువారం మిర్యాలగూడె మాజీ ఎమ్మెల్యే ఆరిబండి లక్ష్మీనారాయణ 25వ వర్థంతి సందర్భంగా నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆరిబండికి విద్యా, విద్యార్థులు అన్న ఎంతో ఇష్టమని ఆయన ఆశయసాధలో మనవడిగా 2002నుండి విద్యార్థుల కోసం అనేక సేవ కార్యక్రమాలు చేస్తున్నానని, నేరేడుచర్లలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు లక్ష్మినారాయణ కారణమన్నారు. విద్యాపరంగా ఏ అవసరం వచ్చిన సంస్థను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మణ్, మాజీ సర్పంచ్ మర్రి నాగేశ్వర్‌రావుర, కొప్పు రామకృష్ణ, కాసాని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.